
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 10, నవంబర్ 2025 16 పేజీలు



- రక్షణ కవచాలు లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు
- ఏబి స్విచ్ లు లేకుండానే నేరుగా విద్యుత్ సరఫరా
- అనేక గ్రామాల్లో గృహాల పైనుంచే వెళ్లిన విద్యుత్ వైర్లు
- బిక్కు బిక్కు మట్టు కాలం వెళ్లదీస్తున్న పల్లె ప్రజానీకం
- కాల నాగుల్లా కాటేస్తున్న విద్యుత్ తీగలు
- గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు
- బాధితుల కుటుంబాల దరిచారని పరిహారం
- విద్యుత్ శాఖను వేటాడుతున్న సిబ్బంది ఖాళీలు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం





# యమపాశాలుగా.. లూజు లైన్లు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** పల్లెప్రాంతాల్లో విద్యుత్ భద్రత కేవలం కాగితాలకే పరిమితమైపోయింది. గ్రామ వీధుల గుండా వేలాడుతున్న లూజు లైన్లు, రక్షణ కవచాలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి. ఏబీ స్విచ్‌లు లేకుండానే నేరుగా విద్యుత్ సరఫరా జరుగుతుండడం వల్ల ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.అనేక గ్రామాల్లో విద్యుత్ వైర్లు ఇళ్ల పైకప్పుల మీదుగా, చెట్ల కొమ్మల మధ్యగా పాకుతూ ఉండటంతో ఏ క్షణాన్నైనా ప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది. చిన్నపిల్లలు, పశువులు, రైతులు అనేకసార్లు విద్యుత్ తీగలకు బలైపోయినా అధికార యంత్రాంగం స్పందన మాత్రం ఆలస్యం అవుతోంది.గాలిలో కలుస్తున్న నిండు ప్రాణాలు అనే వాస్తవం గ్రామాల్లో ప్రతీ సంవత్సరం పునరావృతమవుతోంది. బాధితుల కుటుంబాలకు తగిన పరిహారం అందకపోవడం, మరమ్మత్తు పనులు వాయిదా పడటం, సిబ్బంది కొరతతో విద్యుత్ శాఖ పని తీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న లైన్ మెన్, సబ్ ఇంజనీర్ పోస్టులు పూరించకపోవడం వల్ల సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. గ్రామాల్లో విద్యుత్ లైన్ల మరమ్మత్తు, ట్రాన్స్‌ఫార్మర్లకు రక్షణ కవచాల అమరిక, ఏబీ స్విచ్‌లు ఏర్పాటు వంటి చర్యలు తక్షణం చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. చెదిరిపోయిన తీగలు, రక్షణ కవచాలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ స్విచ్‌లు లేకుండా నేరుగా సరఫరా అవుతున్న విద్యుత్ - ఇవన్నీ గ్రామాల్లో భయాందోళనకు గురిచేస్తున్నాయి.

2 లో..

# రెట్టింపైన రేట్లు

- చుక్కల నంటుతున్న కూరగాయల ధరలు
- ప్రజలకు భారమైన ధరలు
- మొంథా తుఫాన్ ప్రభావంతో కొండెక్కిన ధరలు

**ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట)**

రోజురోజుకు శాఖాహారుల సంఖ్య పెరుగుతుంది. ఆరోగ్యానికి శాఖాహారమే మంచిదని భావించిన ప్రజలు కూరగాయల భోజనానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మాంసాహారము తినేవారి సంఖ్య కొంత మేరకు తగ్గింది. పలు కారణాలే ఇందుకు నిదర్శనం అంటున్నారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనది కావడంతో ఈ మాసంలో మాంసం తినేవారి సంఖ్య తగ్గింది. కూరగాయల భోజనానికి ప్రాధాన్యత ఇచ్చే వారి సంఖ్య పెరిగింది. ఈ నేపథ్యంలో కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడింది. రెట్టింపు రేట్లతో జనం



2 లో..



16వ పేజీలో..

# యాదగిరి గుట్టకు రికార్డ్ స్థాయిలో.. ఆదాయం

- కోటి రూపాయలు దాటిన ఆదాయం
- గుట్టకు పోటెత్తిన భక్తులు
- క్యూలైన్లో భక్తులు, వ్రత పూజల్లో పుణ్య దంపతులు
- శ్రీ స్వామివారికి సువర్ణ పుష్పార్చన

**యాదగిరిగుట్ట, నవంబర్ 9, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆదివారం వివిధ కైంకర్యాల ద్వారా వచ్చిన ఆదాయం గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో వచ్చింది. కార్తీక మాసం ఆపై సెలవు రోజు కావడంతో భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో శ్రీ స్వామివారి దేవస్థానానికి 1 కోటి 57 వేల,322 రూపాయలు భారీ ఆదాయం చేకూరింది. అంతేకాకుండా కార్తీక మాసంలో మొక్కులు తీర్చుకునే ప్రత్యేక పూజా

# యమపాశాలుగా లూజు లైన్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

### ప్రాణాలు తీస్తున్న లూజు లైన్లు..

జిల్లాలో వలిగొండ, మోటకొండూరు, తుర్కపల్లి, రాజపేట, అడ్డ గూడూరు, మోత్కూరు ,గుండాల, ఆలేరు రామన్నపేట, చౌటుప్పల్ ,ఆత్మకూరు, మండలాల పరిధిలో ఉన్న పలు పల్లెల్లో విద్యుత్ తీగలు చెట్ల కొమ్మల్లో వేలాడుతూ కనిపిస్తున్నాయి. కేవలం ఒక గాలి దెబ్బకు స్తంభాలు ఒణుకుతుండగా, తీగలు నేలకంటా తగలడం సాధారణమే అయింది. అనేక చోట్ల గృహాల పైకప్పులపైగానే తీగలు వెళ్లడం వల్ల ప్రజలు తలుపులు తెరవడానికే భయపడుతున్నారు.

### రక్షణ కవచాలు లేని ట్రాన్స్‌ఫార్మర్లు..

జిల్లాలో అనేక గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్‌కి రక్షణ కవచం లేకుండా తెరచి కనిపిస్తోంది. వర్షాలు పడే వేళ విద్యుత్ సర్క్యూట్‌లు, లైవ్ కనెక్షన్లు బయటకు వచ్చి చిటపటలాడుతుంటే, అధికారులు మాత్రం 'నో అబ్జెక్షన్' ధోరణిలోనే ఉన్నారు. ఈ కారణంగా ఇటీవలే వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో బండ అంజయ్య ఆయన భార్య అంజమ్మలు విద్యుత్ షాక్ కు గురై చనిపోయారు . అలాగే గుండాల మండలంలోని సుద్దాల గ్రామంలో మబ్బు రాములు, పెద్ద పడిశాల గ్రామంలో రావుల మల్లేశం, సీతారాంపురం గ్రామంలో ఇందిరాల పద్మ వస్తా కొండూరు గ్రామంలో సుంకర మహేష్ ,బండ కొత్తపల్లి గ్రామంలో కొమురయ్య అనే వ్యక్తులు విద్యుత్ షాక్ కు గురై ప్రాణాలు కోల్పోయారు . రాజపేట మండలంలో విద్యుత్ శాఖలో పనిచేసే విద్యుత్ లైన్ మెన్, ఆలేరు మండలం లైన్ మెన్ గా విధులు నిర్వహించే మెండి గుజ్జుల సోమయ్య విద్యుత్ షాక్ గురై నిండు ప్రాణాలు కోల్పోయారు. మోట కొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో గంధ మల్ల రాణి ,శివరాత్రి గౌరమ్మలు విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2018 19 సంవత్సరములు 17 మంది, 2019 20లో 18మంది , 2020 21 లో 12 మంది, 2021 22లో 10మంది 2022 23లో 13 మంది తోపాటు ఆరు మూగ జీవాలు,2023 24 19 మంది తోపాటు 44 మూగజీవాలు, 2024 25 లో 17 మందితో పాటు 61 మూగ జీవాలు, 2025 26 లో 9 మూగ జీవాల నిండు ప్రాణాలు కోల్పోయినాయి. విద్యుత్ ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాల్లో నేటికీ కొన్ని కుటుంబాలకు పరిహారం కూడా అందలేదు.

### ఏబీ స్విచ్‌లు లేకుండా నేరుగా సరఫరా..

విద్యుత్ శాఖ నిరక్ష్యం కారణంగా అనేక గ్రామాల్లో ఏబీ స్విచ్‌లు అమర్చకుండానే ట్రాన్స్‌ఫార్మర్ల నుంచి నేరుగా లైన్లు సరఫరా అవుతున్నాయి. ఇది నియమావళి విరుద్ధమే కాక ప్రమాదానికి దారి తీసే అంశం. ఈ తరహా నేరుగా కనెక్ట్ అయిన లైన్లు షార్ట్ సర్క్యూట్‌లకు కారణమవుతూ, పొలాల్లో మంటలు చెలరేగిన ఘటనలు కూడా నమోదయ్యాయి. వ్యవసాయ పంపుసెట్ల వద్ద విద్యుత్ సరఫరా లో ఎటువంటి అంతరాయం తలెత్తిన మరమ్మతులు చేసుకోవాలంటే విద్యుత్ సబ్ స్టేషన్లలో ఎల్ సి తీసుకొని చేసుకోవాల్సిన దుస్థితి క్షేత్రస్థాయిలో అనేక గ్రామాల్లో నెలకొన్నది. దీనికంతటికీ ప్రధాన కారణం ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఏబి స్విచ్ లు లేకపోవడమే. విద్యుత్ శాఖ ను వేటాడుతున్న సిబ్బంది కొరత..విద్యుత్ శాఖలో సిబ్బంది ఖాళీలు అధికంగా ఉండటంతో, మిగతా సిబ్బంది తక్కువ సిబ్బందితో ఎక్కువ బాధ్యతలు మోయాల్సి వస్తోంది. ఒక మండలంలో 2, 3 గ్రామాల పరిధిలో కేవలం ఒక లైన్‌మెన్ మాత్రమే చూసుకుంటున్నట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో మరమ్మత్తులు, తనిఖీలు కేవలం ఫిర్యాదు వచ్చినప్పుడు మాత్రమే జరుగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో అనేక కీలక పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి.విద్యుత్ శాఖ మార్గదర్శకాల ప్రకారం ప్రతి 1,500కనెక్షన్లకు ఒక జేఎల్‌ఎం, ప్రతి3,000 కనెక్షన్లకు ఒక ఏఎల్‌ఎం, ప్రతి 4,500 కనెక్షన్లకు ఒక లైన్ మెన్, ప్రతి6,000 కనెక్షన్లకు ఒకరు చొప్పున విధులు నిర్వహించాల్సి ఉందిసిబ్బంది ఖాళీల వివరాలు ఇలా..యాదాద్రి భువనగిరి జిల్లాలో 454276 విద్యుత్ కనెక్షన్లు ఉండగా ప్రస్తుతం 421గ్రామపంచాయతీ తో పాటు 259 ఆవాసాలకు, 33/11 కెవి 99 విద్యుత్ సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుంది. జిల్లాలో 845 మంది సిబ్బంది విధులునిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 694 మంది మాత్రమే విధులు నిర్వర్తిస్తున్నారు.151 ఖాళీలు ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో 36 మంది ఏఈలు విధులునిర్వహించాల్సి ఉండగా 6 ఖాళీలు, జూనియర్ అసిస్టెంట్లు గా 64 మంది విధులునిర్వహించాల్సిఉండిగా 23 ఖాళీలు ఉన్నాయి. 181 మంది లైన్ మెన్ లు విధులునిర్వహించాల్సి ఉండగా 13 ఖాళీలు ఉన్నాయి. 147 ఏఎల్‌ఎంలునిర్వహించాల్సి ఉండగా 17 ఖాళీలు ఉన్నాయి.150 మంది జేఎల్‌ఎంలు విధులునిర్వహించాల్సి ఉండగా 57 ఖాళీలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 172 పోస్టులుఖాళీగా ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 125 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తంఉమ్మడి నల్గొండ జిల్లాలోనే 448 పైచిలుకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

### పరిహారం దరిచేరని బాధితులు..

గడిచిన ఆరేళ్లలో సుమారుగా 106 మంది విద్యుత్ షాక్‌లతో చనిపోయినట్లు తెలుస్తుంది. ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం ప్రకటించినప్పటికీ, అధికార యంత్రాంగం ఆలస్యం కారణంగా చాలా కుటుంబాలు దారిద్రంలో కూరుకుపోయాయి. ప్రజల ఆవేదనలు..ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. విద్యుత్ స్తంభాలు పడిపోతేనే మరమ్మత్తులు జరుగుతున్నాయని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశాడు. అధికారులు మాత్రం బడ్జెట్ మెటీరియల్ లేకపోవడం ' కారణంగా మరమ్మత పనులు చేపట్టలేకపోతున్నామని పేరు వెల్లడించడానికి జిల్లా స్థాయి అధికారులు ఒకరు స్పష్టంగా పేర్కొంటున్నారు.

### నిపుణుల హెచ్చరిక..

విద్యుత్ భద్రత నిపుణులు చెబుతున్నదేమంటే విద్యుత్ లైన్లు నివాసాల నుండి కనీసం 10 అడుగుల దూరంలో ఉండాలని, రక్షణ కవచాలు లేకపోవడం, లూజు కనెక్షన్లు ఉండటం తరచూ విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి ప్రధానంగా గుండాల మండలం మరిపడిగ, వస్తా కొండూర్ వెల్మజాల ,వంగాల, గుండాల, గంగాపురం రాజాపేట మండలం బొందుగుల, బసంతపురం, గ్రామాలతోపాటు అడ్డగూడూరు, మోత్కూరు ,ఆత్మకూరు, రామన్నపేట మండలాల పరిధిలో అనేక గ్రామాల్లో విద్యుత్ వైర్లు గృహాల మీద నుండి వెళ్లడంతో పరుచు విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తుం.ది తురకపల్లి మండలం వాసాలమర్రి, కొండాపురం, వీరారెడ్డిపల్లి గ్రామాల్లో 11 కెవి కిందనే ఎల్ టి వైర్లు ఉండడంతో తరచూ విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గుండాల మండలం మరిపడగ గ్రామంలో పాఠశాల ఆవరణ నుంచి 11 కి విద్యుత్తు లైన్లు వెళ్లడం తరచూ విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకుంటుండడంతో పాఠశాల విద్యార్థుల సైతం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీసిన సంఘటన సైతం లేకపోలేదు.ప్రభుత్వాలు మారుతున్నా, తీగల భయం మాత్రం మారడం లేదు. విద్యుత్ శాఖలో తక్షణ చర్యలు చేపట్టకపోతే మరిన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదాలు లేకపోలేదు.

# రెట్టింపైన రేట్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

బెంబేలెత్తుతున్నారు. ఒక్కసారిగా కిలో కూరగాయల ధరలు డబల్ రేట్లు పలుకుతున్నాయి. మార్కెట్లకు వెళ్తే ధరలు అందుబాటులో లేకుండా కొండెక్కాయి. దీంతో ఇబ్బందులు కలుగుతున్నాయి. వారం రోజుల వ్యవధిలో ధరలు విపరీతంగా పెరిగాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొంథా తుఫాన్ ప్రభావం ఇందుకు కారణం అంటున్నారు. తుఫాను ప్రభావంతో కూరగాయల తోటల సైతం దెబ్బతిని ధరలు పెరిగాయని పేర్కొంటున్నారు. ఏ కూరగాయల చూసిన కిలో 80 నుంచి 100 రూపాయలు ధర పలుకుతుంది. బీన్స్ కిలో 160 రూపాయలకు చేరింది. సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకపోవడంతో ఆర్థిక భారం పడుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రధాన పట్టణాలలో, మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన కూరగాయల మార్కెట్లలో ధరలు మండుతున్నాయి. మునగకాయ వారం రోజుల క్రితం కిలో 70 రూపాయలు ఉండగా ప్రస్తుతము 150 రూపాయలకు చేరింది. దొండకాయ కిలో 40 రూపాయలు ఉండగా 100కు చేరింది. బీరకాయ కిలో వారం రోజుల క్రితం 50 రూపాయలు ఉండగా ప్రస్తుతము 100 రూపాయలకు చేరింది. కిలో 20 రూపాయలు ఉన్న టమాట 40 రూపాయలు ధర పలుకుతుంది. పచ్చిమిర్చి కిలో 50 రూపాయలు ఉండగా 80 రూపాయలకు చేరింది. క్యారెట్ కిలో 40 నుంచి 80 కి చేరింది. చిక్కుడుకాయ కిలో 80 రూపాయలు ఉండగా 120 రూపాయలకు చేరుకుంది. ఏ కూరగాయల ను కొనాలన్న ఆర్థిక భారం పడుతుంది. కూరగాయలు కొనుగోలు చేసుకునే వారి సంఖ్య తగ్గుతుంది. కొందరు తమ గృహాలలో ప్రతిరోజు రెండు కూరలు తయారు చేసుకునేవారు ఒక కూరకు మాత్రమే పరిమితమయ్యారు. ఉన్నదాంట్లో సరిపెట్టు కుంటున్నారు. అవసరమైతే మామిడికాయ, ఉసిరికాయ, చింతకాయ పచ్చళ్ల కు ప్రాధాన్యత ఇస్తున్నారు. గృహాల్లో పచ్చళ్ళు సిద్ధంగా ఉండటంతో వాటితో కాలం గడుపుతున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా కూరగాయల తోటలు ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సాగు చేయలేదు. దీనికి తోడు తుఫాన్ ప్రభావము కూరగాయల తోటలపై చూపటంతో తోటలు దెబ్బతిని ధరలు పెరిగాయి. అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు తెలంగాణ రాష్ట్రంలో మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైతం మొంథా తుఫాన్ ప్రభావం చూపడంతో కూరగాయల తోటలు దెబ్బతిని దిగుబడి తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. దిగుబడి తగ్గగానే ధరలు ఆకాశాన్ని ఉంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు, విజయవాడ తోపాటు హైదరాబాదు నుంచి కూడా కూరగాయలను దిగుమతి చేసుకుంటారు. తుఫాను తర్వాత ఆయా ప్రాంతాల్లోని కూరగాయల వ్యాపారులు ధరలు పెంచి సరఫరా చేస్తున్నారని హోల్సేల్ వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. మార్కెట్లకు కూడా కూరగాయలు తక్కువగా రావడంతో కొనేవారి సంఖ్య పెరగడంతో ధరలు కూడా పెంచి అమ్ముతున్నారు. తప్పని పరిస్థితుల్లో ధరలు పెంచామని కూరగాయల వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా కార్తీక మాసం కావడంతో శాఖాహారానికి ఎక్కువ శాతం మంది ప్రాధాన్యత ఇస్తున్నారు. అక్టోబర్ 22న కార్తీకమాసం ప్రారంభమైంది. నవంబర్ 19 తో కార్తీక మాసం ముగియనుంది. ఈ మాసంలో ఎక్కువగా వ్రతాలు, పూజలు, సామూహిక వనభోజనాలు, ఆలయాల్లో అభిషేకాలు, ఉపవాస దీక్షలను ఆచరిస్తుంటారు. అంతేకాకుండా అయ్యప్ప మాలలు, ఆంజనేయస్వామి మాలలు ధరిస్తూ నిత్యం పూజలు చేస్తూ ఎంతో నిష్టతో ఉంటారు. మాలాధారణ పూర్తయ్యేంతవరకు శాఖాహారాన్ని భుజిస్తారు. దీంతో కూరగాయలు కొనుగోలు చేసేవారి సంఖ్య పెరగడము ధరలు అందుబాటులో లేకపోవడం ఇబ్బందిగా మారింది. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల తోటల సాగు జరుగుతుంది. వరి, పత్తి, కంది, పెసర, మొక్కజొన్న తదితర పంటలకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులు కూరగాయల సాగుకు ఇవ్వడం లేదు. కూరగాయలు పండించాలంటే ఎంతో శ్రమతో కూడుకున్న పని. దీంతో ఆశించిన స్థాయిలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కూరగాయల పంటల సాగు జరగడం లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 73 మండలాల్లో కూరగాయల తోటల సాగును పరిశీలిస్తే ప్రతి మండలంలో రెండు మూడు గ్రామాలలో మినహాయిస్తే మిగిలిన చోట్ల అంతగా తోటలు సాగు చేయడం లేదు. మిగిలిన పంటల సాగుకు ఇచ్చిన ప్రాధాన్యత కూరగాయల తోటల సాగుకు ఇవ్వకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో ధరలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడ్డప్పుడు ధరలు కొండెక్కుతున్నాయి. అన్ని మండలాలలో ఎక్కువ శాతం కూరగాయల తోటల సాగుకు సంబంధిత శాఖ అధికారులు రైతులను చైతన్య పరచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేని పక్షంలో పక్క రాష్ట్రాల నుండి కూరగాయలను దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది. ప్రస్తుతము పెరిగిన కూరగాయల ధరలు తగ్గాలంటే కొంత సమయం పట్టే అవకాశం లేకపోలేదు.

# ఘనంగా జాతీయ న్యాయ సేవల దినోత్సవం

## ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోండి

## వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహన కార్యక్రమం

**పాల్వంచ టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త:**

జాతీయ న్యాయ సేవల దినోత్సవం నవంబర్ 9 సందర్భంగా ఆదివారం పాల్వంచ వికలాంగుల కాలనీ లో న్యాయ అవగాహనా కార్యక్రమం ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... సమాజంలోని బలహీన వర్గాల వారికి, దివ్యాంగులకు న్యాయ సహాయం పొందడంలో ఉన్న హక్కులు, అవకాశాలపై ప్రసంగించారు. ఆర్థిక, సామాజిక లేదా ఇతర కారణాల వల్ల న్యాయ సహాయం పొందలేని వారికి ఉచితంగా, సమర్థవంతంగా న్యాయ సేవలు అందించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. న్యాయ సేవల అధికార సంస్థల చట్టం1987 అమలులోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని దీనిని ప్రతి సంవత్సరం నవంబర్ 9న జరుపుకుంటారని అన్నారు. ఈ సందర్భంగ ఉచిత న్యాయ సహాయ పథకాలు, లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం,పారా లీగల్ వాలంటీర్ల సేవలు, దివ్యాంగుల హక్కులు మరియు చట్టాలు వంటి అంశాలపై కాలనీవాసులకు విపులంగా వివరించారు. ఆదాయ పరిమితిలో ఉన్నవారు, షెడ్యూల్డ్ కులాలు/తెగలకు చెందినవారు, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వంటి వారికి ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. న్యాయపరమైన సమస్యలు ఏమైనా ఉంటే న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, నిస్సహాయతతో న్యాయానికి దూరం కాకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్పెషల్ జ్యూడిషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు మాట్లాడుతూ... చట్టం ముందు అందరూ సమానులేనని పేర్కొన్నారు. పేద తారతమ్యం లేకుండా అందరికీ న్యాయసేవలు అందుబాటులో ఉంటాయని అన్నారు. పేదలు ఎలాంటి ఖర్చు లేకుండా న్యాయసేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్‌రావు, బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు జె. గోపికృష్ణ, న్యాయవాదులు ఎర్రపాటి కృష్ణ, హరి, దేవేందర్, పారా లీగల్ వాలంటీర్స్ బి. బీక్షమయ్య, ఎం. జానకిరామ్, కె. వీరభద్రం,బి. రాజమణి, ఎ.జి.వో రమాదేవి,గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం.సత్యనారాయణ,ఆదివాసి సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలకం. రామకృష్ణ, జిల్లా రైతు సంఘ సభ్యులు మోర. రవి, ఆదివాసి నాయకులు వజ్జా.వాసు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కురుమసంఘం పదవినుంచి ఆలేటిసిద్దిరాములును తొలగింపు

### - ప్రకటించిన సంఘం నేతలు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్ష పదవి నుండి ఆలేటి సిద్దిరాములను తొలగించినట్టు సంఘం నేతలు ఆదివారం ఒక ప్రకటనలో ప్రకటించారు. ఇకపై ఆయనకు సంఘంతో ఎటువంటి సంబంధం ఉండదని జిల్లా కమిటీ స్పష్టంచేసింది. రాష్ట్ర ఉపాధ్యక్షులు సేవెల్లి సంపత్, జిల్లా అధ్యక్షుడు కంచె రాములు, ప్రధాన కార్యదర్శి జాయ మల్లేశ్ సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వారు పేర్కొన్నారు. కురుమ సంఘాన్ని భ్రష్టు పట్టించే విధంగా వ్యాఖ్యలు చేయడమే కాకుండా, రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఒగ్గుకళా ప్రావీణ్యులు, ఒగ్గుకళా సామ్రాట్ దివంగత డాక్టర్ చుక్క సత్తయ్య విగ్రహ ఏర్పాటు సందర్భంగా, ఒగ్గు పూజారులను, జనగామ పట్టణ కమిటీ ప్రతినిధులను దుర్వచనాలతో అవమానపరిచిన ఆలేటి సిద్దిరాములుపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు. సంఘ గౌరవానికి భంగం కలిగించే విధంగా ప్రవర్తించినందున ఆయనను జిల్లా ఉపాధ్యక్ష పదవి నుండి, అలాగే జిల్లా కమిటీ నుండి పూర్తిగా తొలగించామని నేతలు స్పష్టం చేశారు. ఇకపై ఆయనకు జిల్లా కురుమ సంఘంతో ఎటువంటి సంబంధం ఉండదని ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

## ఘనంగా చుక్క సత్తయ్య విగ్రహ ఏర్పాటు మహోత్సవం

జనగామ టౌన్, నవంబరు 9 ప్రభాతవార్త :

జనగామ జిల్లా కేంద్రంలోని కళ్లెం రోడ్డు కమాన్ పక్కన ఒగ్గుకళా ప్రవీణులు, ఒగ్గుకళా సామ్రాట్, కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ చుక్క సత్తయ్య 8వ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహఏర్పాటు మహోత్సవ కార్యక్రమాన్ని సబ్బండ వర్గాలు, కళాకారుల జేజేల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా చుక్క సత్తయ్య ఒగ్గుకలకు చేసిన సేవలను కొనియాడారు. 8వేల యువకళాకారులను తీర్చిదిద్దిన ఆది గురువు డాక్టర్ చుక్క సత్తయ్య నేటి కళాకారులకు చిరస్మరణీయులు అని, ఆయన జన్మదినం 29 మార్చ్, 2026 రోజున చుక్కా సత్తయ్య విగ్రహం ప్రభుత్వ పెద్దల చేతులమీదుగా ఆవిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కురుమసంఘం ఉపాధ్యక్షులు సెవెల్లి సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బాల్దే మల్లేశం, జూకంటి శ్రీశైలం, కోపా అధ్యక్షులు కడకంచిమధు, కోశాధికారి ఏంద్రు వైకుంఠం, కేమిడి ఉపేందర్, లింగాలఘనపూర్ కురుమ సంఘం మండలఅధ్యక్షులు బండ చంద్రమౌళి, జనగామ జిల్లా ఒగ్గుసంఘం అధ్యక్షులు బండి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి జంగిడి సిద్దులు, మహిళా బోనాల కోలాటం జనగామ జిల్లా



స్టీరింగ్ కమిటీ ఆడబిడ్డలు, గౌరవ సలహాదారులు చౌదరిపల్లి రోషయ్య, బంద్రు సత్తయ్య, జనగామ కుమ్మరి సంఘం అధ్యక్షులు నిడిగొండ రాజశేఖర్, కులపెద్దలు తాండూరు కేశవులు, నిడిగొండ రాములు, పాలబిందెల రమేష్, కవి కడకంచి పాపయ్య, కోశాధికారి బండి ప్రవీణ్, నెల్లుట్ల పెద్ద కురుమ కడకంచి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి బర్లఅనిల్ కుమార్, లింగాలఘనపూర్ మండల అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్, మండల గౌరవ సలహాదారులు చౌదరిపల్లి ఎల్లయ్య, చౌదరిపల్లి అంజయ్య, కార్యవర్గ సభ్యులు, నోముల ప్రభాకర్, బుగ్గ శ్రీనివాస్, బడికే శ్రీనివాస్, చౌదరిపల్లి మల్లయ్య, చౌదరిపల్లి ఉపేందర్, చౌదరిపల్లి ప్రవీణ్, చౌదరపల్లి ప్రశాంత్, బండ మల్లేష్, బర్ల భరత్, జనగామ మండల సలహదారులు జాయ సత్తయ్య, బండారి చంద్రయ్య పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఘన విజయమే..

### - ప్రచారంలో పాల్గొన్న మాజీ మున్సిపల్‌చైర్మన్ వేమళ్ల

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ది ఘన విజయమేనని జనగామ జిల్లా కాంగ్రెస్ మాజీ మున్సిపల్ చైర్మెన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో భాగంగా ఆదివారం ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు





జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకోసం ఇంటింట ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుపై అత్యంత మెజారిటీ ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి విశేష కృషి జరుగుతోందని తెలిపారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, అన్ని ప్రాంతాల్లో లబ్ధిదారులకు సన్న బియ్యం అందజేసేందుకు రేషన్ షాపులు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ప్రచార కార్యక్రమంలో టీపీసీసీ మైనార్టీ విభాగం వైస్‌చైర్మన్, న్యాయవాది జమాల్‌షరీఫ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు, స్థానిక నాయకులు, కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

## శ్రీవిద్య జన్మదినం సందర్భంగా అన్నదానం

జనగామ కల్చరల్, నవంబరు 9 ప్రభాతవార్త :



ముత్త శ్రీ విద్య పుట్టినరోజు సందర్భంగా భర్త సతీష్ తల్లిదండ్రులు పజ్జూరి అరుణ-రాజు జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గ్రెన్ మార్కెట్ ప్రాంతాల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు జనగామ రైల్వేస్టేషన్ వద్ద బీహార్ వలస కార్మికులకు, నిరాశ్రయులకు ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు. ఈసందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మణికుమార్, ప్రధాన కార్యదర్శి వంగభీమ్ రాజు మాట్లాడుతూ ముత్త శ్రీవిద్య పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిర్వహించిన కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాలలో నిరుపేద గుడిసె వాసులకు స్థానిక రైల్వే స్టేషన్ వద్ద బీహార్ వలస కార్మికులకు అన్నదానం ఒక పూట ఆకలిని తీర్చి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు కొయ్యడ రవి, తుంగ సతీష్, మద్దెల కార్తీక్, బింగి నర్సింహులు, మహమ్మద్ అఫ్రోజ్, క్రాంతి, పృథ్వీ, పండు, వివేక్, మోషేపాల్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మతిస్థిమితం లేని వ్యక్తికి సహాయం

డిండి, నవంబర్ 9, ప్రభాతవార్త,



నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో మంచి స్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్న గుర్తు తెలియని వ్యక్తికి నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలం తిప్పారెడ్డి పల్లి గ్రామంలో మల్టీ పర్పస్ వర్కర్ గా పని చేస్తున్న ఎండి ముస్తఫా ఆదివారం మానవతా సహాయాన్ని అందించారు. ఆ వ్యక్తికి దుస్తులను అందించి క్షవరం చేయించారు. తాత్కాలిక అవసరాల కోసం ఆర్థిక సహాయాన్ని అందించారు. ముస్తఫా చేసిన సహాయానికి డిండి గ్రామస్తులు ముస్తఫాకు అభినందనలు తెలిపారు.

## కొయ్యలగూడెం బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం

చౌటుప్పల్, నవంబర్ 9 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ బ్రిడ్జిపై ఆదివారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడ వైపు వేగంగా వెళ్తున్న బీఎండబ్ల్యూ కారు అదుపుతప్పి ముందున్న లారీని వెనక నుండి ఢీకొట్టి కారు అదుపుతప్పి గాలిలో చెక్కర్లు కొడుతూ పక్కన వెళ్తున్న మరో స్విఫ్ట్ కారుపై పడింది. ఈ ఘటనలో బీఎండబ్ల్యూ కారులో వెళ్తున్న ఇద్దరికీ సల్ప గాయాలయ్యాయి. రెండు కార్లు కొయ్యలగూడెం బ్రిడ్జిపై రోడ్డుకు అడ్డంగా పడడంతో రెండు వైపులా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ ఎస్సై ఉపేందర్ రెడ్డి తో కలిసి ప్రమాదం జరిగిన స్థలాన్ని చేరుకొని గాయపడిన ప్రయాణికులతో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. గాయపడిన వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా పడిన రెండు కార్లను క్రేన్ సహాయంతో తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేపీ ఎమ్మెల్యే గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్న పెరుమాండ్ల

స్టేషన్‌ఘన్‌పూర్, నవంబరు 9 ప్రభాతవార్త :

జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా జనసేన తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎర్రగడ్డ ప్రాంతశక్తి కేంద్రఎన్నికల ఇంచార్జి, బీజేపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) ముఖ్య నాయకులతో కలిసి పాల్గొని ప్రచారం చేశారు. ఈసందర్భంగా దీపక్‌రెడ్డికి అత్యధిక మెజార్టీతో ఓట్లువేసి గెలిపించాలని ప్రచారంలో కోరారు.



# కొండపైన కాంగ్రెస్ పిఆర్వోల దర్శనాల దందా

**కాంగ్రెస్ పిఆర్వోల ఇష్టారాజ్యం నడుస్తుంది.**
**పిఆర్వోల వల్ల గుట్ట ఆదాయానికి గండి.**
**గుట్టకు వచ్చి ఏడాది గడిచినా రూపాయి కేటాయింపు లేదు.**
**స్వామివారి ఆలయంపై సీఎం కి పట్టింపేది.**
**ఆదాయానికి గండి పడుతున్నా ఊసేత్తని సీఎం.**
**స్వామివారి ఆలయంపై కాంగ్రెస్ ప్రభుత్వ నిరక్ష్యం పట్ల త్వరలో కార్యాచరణ.**
**బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె**

*.యాదగిరిగుట్ట, నవంబర్ 9,(ప్రభాతవార్త):*



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చి ఏడాది గడిచిన రూపాయి కేటాయింపు జరగలేదని,బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది రేవంత్ రెడ్డి తన పుట్టిన రోజు సందర్భంగా స్వామివారి దర్శనానికి వచ్చి అధికారులతో సమీక్షలు జరిపి, పెండింగ్ పనులపై నివేదిక కోరాడు. 100 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తానని ప్రకటించి, ఇప్పటికీ గుట్ట అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా కేటాయించాలేదని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడారు, కేసీఆర్ రూ. 1300 కోట్ల ప్రభుత్వ ఖాజానాతో స్వామివారి ఆలయాన్ని ప్రపంచమే అబ్బురపడే విధంగా పునర్నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం ఆలయాన్ని కనీసం పట్టించుకోవడం లేదన్నారు. కొండకింద షాపింగ్ కాంప్లెక్స్ లో పెండింగ్ పనులు పూర్తి చేసి టెండర్లు వేస్తే స్వామివారి ఆదాయం పెరిగే అవకాశం ఉన్నా, ప్రభుత్వానికి మాత్రం ఆ ఆలోచన లేకపోవడం దారుణమన్నారు. కొండపైన స్వామివారి కళ్యాణమండపం, సంగీత మండపాలతో పాటు ఇంకా నిర్మించాల్సిన భవనాలు ఉన్నా, రేవంత్ రెడ్డి ఊసేత్తడం లేదన్నారు. ఆలయ పరిసర ప్రాంతాలలో మరింత అభివృద్ధి జరగాలని, ఇక్కడి ప్రాంతం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కేసీఆర్ ఆలోచిస్తే, ఇందుకు భిన్నంగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐల్లయ్య అనుచరులు, బినామీలు, కొండపైన అడ్డదారిన కాంట్రాక్టులు చేజిక్కించుకుని భక్తులను పీడిస్తున్నారని అన్నారు. స్వామివారి ఆలయాన్ని వ్యాపార సంస్థగా మార్చి డబ్బులు దండుకునే పని చేస్తున్నారని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పోలిస్తే ప్రస్తుతం గుట్టపైన బిన్నమైన వాతావారణం అలుముకుందన్నారు. కాంట్రాక్టర్ల వద్ద అధికారులు లంచాలకు ఎగబడ్డారని, ఎమ్మెల్యే, ఎంపీల పేరిట పీఆర్వోలుగా చలామణి అవుతున్న 10 మంది పీఆర్వోలు దర్శనాల దందాలు చేస్తూ రోజుకు వందల రూపాయలు దండుకుంటున్నారని తెలిపారు. కొండపైకి వెల్లే వాహానాల విషయంలో పీఆర్వోల తీరు ఇష్టారాజ్యంగా మారిందన్నారు.

రోజుకు వందల వాహానాలను కొండపైకి అనుమతిస్తూ డబ్బులతో జేబులను నింపుకుంటున్నారని, గత పదేళ్ల బీఆర్ఎస్ కాలంలో లేని విధంగా ఇటీవల దేవస్థాన అధికారి రామారావు ఏసీబీకి పట్టుబడ్డారంటే కొండపైన జరుగుతున్న అవినీతిఅక్రమాలు ఏస్థాయిలో ఉన్నా యో ఉహించలేమన్నారు. టెండర్లు లేకుండానే స్వామివారి వస్త్రాల విక్రయాలు, కొబ్బరి కాయ విక్రయాలు కొనసాగిస్తూ ఆలయానికి గండి కొడుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామివారు అత్యంత శక్తి వంతమైన దేవుడని సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. స్వామివారి ఆదాయన్ని దోచుకుంటున్న ఎవ్వరిని వదిలిపెట్టడని అన్నారు. అంతకు అంత మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష్యం పట్ల త్వరలో కార్యాచరణ.స్వామివారి ఆలయాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యపు వైఖరిని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మండలం , పట్టణ శాఖ ఆధ్వర్యంలో త్వరలో భవిష్యత్తు కార్యాదరణ ప్రకటించనున్నట్లు తెలిపారు.గుట్ట అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు కొండపైన జరిగిన అవినీతిపై కరపత్రాలు విడుదల చేస్తామన్నారు. ఊరూరా పాదయాత్ర నిర్వహించి, గుట్టపైన జరుగుతున్న అవినీతి ప్రజలకు వివరిస్తామన్నారు. పుట్టిన రోజు సందర్భంగా మూసి ప్రక్షాళన చేస్తానని భీమలింగం ఆలయం వద్ద పూజలు నిర్వహించి, పట్టించుకోవడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పట్టణ ప్రధాన కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, ఆరే శ్రీధర్, నాయకులు మాటూరి బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండపైన కొండ కింద ప్రాంతాలలో బ్యాగేజీ స్క్రీనింగ్ ఏర్పాటు.

**కొండపైన కొండ కింద ఏరియాలలో పార్కింగ్ వ్యవస్థ మెరుగుపరచాలి.**

*. యాదగిరిగుట్ట, నవంబర్ 9,(ప్రభాతవార్త):*



ఆలయ ఈవో ఎస్. వెంకటరావు , ఐఏఎస్ ఆదివారం భక్తుల సదుపాయములు దేవస్థాన భద్రత విషయమై కొండపైన కొండక్రింద ప్రాంతాలలో బ్యాగేజీ స్క్రీనింగ్ వ్యవస్థ ఏర్పాటునకు సంబందించి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, ఆలయ అధికారులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, యాదగిరిగుట్ట వారితో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా బ్యాగేజ్ కౌంటర్ల స్థాపన, వినియోగం వంటి అంశాలను పరిశీలించి, భక్తుల సౌకర్యార్థం సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి వాహానం కొండపైకి ప్రవేశించే ముందు పూర్తిగా స్కానింగ్ చేయబడాలని భద్రతా దృష్ట్యా ఆదేశాలు జారీ చేశారు.ఇందుకోసం రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేయుటకు ప్రభుత్వానికి సమగ్ర నివేదిక పంపబడుతున్నది. ఈ కమిటీ ద్వారా ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించే ప్రాంతాల్లో బ్యాగేజ్ స్కానర్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది.అలాగే వాహన పార్కింగ్ సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, కొండపైన కొండక్రింద ప్రాంతాలలో పార్కింగ్ వ్యవస్థను మెరుగుపంచాలని సూచించారు.ఆలయంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లు మరింత కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి వాహానం ప్రతి భక్తుని ప్రవేశ సమయంలో స్కానింగ్ తప్పనిసరి చేయాలని, ఏ విభాగమూ నిరక్ష్యం చేయరాదని సూచించారు. అలాగే ట్రాఫిక్ సమస్యల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, భక్తుల రాకపోకలు సులభంగా జరిగేలా ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని ఆదేశించారు.తదుపరి, కొండపైన గల వైద్యశాలను కూడా తనిఖీ చేసారు, చేసి ఎల్లప్పుడూ అంబులెన్స్ అందుబాటులో ఉండేలా, అత్యవసర వైద్య సదుపాయాలు నిరంతరంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అలాగే వికలాంగులు, గర్భిణీ మహిళలు, వృద్ధ భక్తులను ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పించి, ఆలయ దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.పై ప్రకారం తక్షణం అమలు చేయవలసిందిగా ఈవో వెంకట్రావు సంబంధిత శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల సౌకర్యం,భద్రత కోసం అవసరమైన ఏర్పాట్లు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. భక్తుల సౌకర్యం, భద్రత దేవస్థాన ప్రదాన లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి శ్రీనివాస్ నాయుడు, సిఐ భాస్కర్,ఆర్ ఐ శేషగిరిరావు ,దయాకర్ రెడ్డి జూసెట్టి కృష్ణ,రఘు,తదితరులు ఉన్నారు.

## పది ఆటోల కు జరిమానా

*మునగాల , నవంబర్ 9, ప్రభాతవార్త :*

పది ఆటోల కు జరిమానా విధించినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎన్ హెచ్ 65 జాతీయ రహదారి పై వెహికల్ చెకింగ్ చేసి పరిమితికి మించి ఆటోల లో కూలీలను తరలిస్తున్నటువంటి ఆటోల ఆపి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు .ఆటో డ్రైవర్ల కు ఆటోలోని ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాల పై అవగాహన కల్పించడం జరిగింది. వాహనాల కి సంబంధిత పత్రాలు లేకుండా వాహనాన్ని నడప రాదని, ప్రయాణికులు పరిమితికి మించి వాహనాల లో ప్రయాణించి ఇబ్బందులకు గురి కావద్దని సూచించారు. ఆటోలకి మోటార్ వెహికల్ ఆక్ట్ ప్రకారం జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. సదరు ఆటో డ్రైవర్లు తిరిగి అలాగే ప్రవర్తించి నట్లయితే అట్టి వెహికల్స్ ని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. వి. ఐ. కోదాడ కు అప్పగిస్తామన్నారు.ఆటో డ్రైవర్లు, ఓనర్లు ప్రభుత్వ నిబంధనల మేరకు నడుచుకోవాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఆకాశ దీపోత్సవం

*నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త*

మండలంలోని పలు దేవాలయాలలో ఆదివారం రాత్రి ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో, సిరిపురం, రత్నవరం గ్రామాలలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయాలలో ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించారు. ఒత్తులు వెలిగించి నూనె వేసి ధ్వజ స్తంభాల వద్ద ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆకాశ దీపోత్సవం అనంతరం తీర్థ ప్రసాదాల వినియోగంతో ముగిశాయి.




## ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్

*నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త :*

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంక్షలతో పత్తి రైతులు నష్టపోతున్నందున ఆంక్షలు ఎత్తివేయాలని రైతులు కోరుతున్నారు. ఎకరానికి 12 క్వింటాళ్లుగా ఉన్న పత్తి కొనుగోలు పరిమితిని ఏడు క్వింటాళ్ల కు కుదించడం తో దళారులకు పత్తి అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం కారణంగా నష్టపోతున్నామని అంటున్నారు. కపాస్ కిసాన్ యాప్ వినియోగంలో రైతులకు పూర్తిస్థాయి అవగాహన లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. యాప్ సరిగా పని చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సాంకేతిక సమస్యల కారణంగా యాప్ లో వివరాలు నమోదు చేయలేకపోతున్నారు. వర్షాలకు పత్తి తడిసి ముద్దయింది. పత్తి కొనుగోలుకు తేమ శాతం 8 నుంచి 12 వరకు ఉండాలని ప్రభుత్వం నిర్ణయించింది. వర్షాలకు తడవడంతో రైతు నష్టపోతున్నారు. తేమ 20 శాతం ఉన్న పత్తి కొనుగోలు చేయాలని కోరుతున్నారు. కొత్త నిబంధనలతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. తేమ శాతము 20 కి పెంచాలని 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## రైతు రత్న పురస్కారాలు

*నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త*

:రాష్ట్రంలో సుస్థిర, సమీకృత, వినూత్న సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలను సాగు చేస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్న రైతులను ప్రోత్సహించేందుకు గాను రైతు రత్న పురస్కారాలను అందజేసేందుకు వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ పురస్కారాలు పొందేందుకుగాను ఆసక్తి కలిగిన రైతులు ఈనెల 18 లోగా ఆయా జిల్లాలలోని మండల వ్యవసాయ శాఖ అధికారులను కలిసి దరఖాస్తులను అందజేయవచ్చు. పురస్కారాలకు ఎంపికైన వారిని డిసెంబర్ 3,4, తేదీల్లో హైదరాబాద్ లో జరిగే మహా కిసాన్ మేళాలో పురస్కారాలను అందజేయనున్నారు. రైతులను ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వము ఈ పురస్కారాలను అందజేస్తుంది.

## యువత పోరాటానికి సిద్ధం కావాలి

*చిలుకూరు, నవంబర్ 9, ప్రభాతవా*

ఉద్యోగ, ఉపాధి హక్కుల కోసం యువత పోరాటానికి సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండల్ పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఏఐవైఎఫ్ 11వ మహాసభల్లో మాట్లాడారు. ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో పాలక ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయన్నారు ముందుగా ఏఐవైఎఫ్ జెండాను ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండల్ ఆవిష్కరించారు. నూతన మండల కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా అనంతుల రాము, ప్రధాన కార్యదర్శిగా కడారు మధు, వర్కింగ్ ప్రెసిడెంట్ వజ్రపు శ్రవణ్ కుమార్ ఉపాధ్యక్షులుగా ముసుకుల శ్రీనివాసరెడ్డి, పిల్లుట్ల జగదీష్ గురు స్వామి సహాయ కార్యదర్శులుగా కాంపాటి రంజిత్ కుమార్ మీసాల సాయి, గోపి, భాస్కర్ తో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

## కార్మిక హక్కుల పోరాటాల సారధి సిఐటీయు

*మునగాల, నవంబర్ 9, ప్రభాతవార్త :*

ఐక్యత, పోరాటం నినాదం తో ఏర్పడిన సీఐటీయు దేశంలో కార్మిక వర్గ హక్కుల కోసం అనేక పోరాటాలు చేస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం సిఐటియు 3వ మహాసభల జెండా ను కిన్నెర సరోజన ఆవిష్కరణ చేశారు. అ సిఐటియు కార్మిక వర్గ పక్షపాతి గా ఈ సమాజంలో శ్రమ దోపిడీ అంతం చేయడానికి నిరంతరం కార్పోరేట్ పెట్టుబడిదారుల తో పోరాడు తున్నదని అన్నారు. కార్మికులను సంఘటిత పరుస్తూ ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ గ్రాపంచాయతీ, మున్సిపల్ కార్మికులు ,కాంట్రాక్టు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి, ఆశ మధ్యాహ్నం భోజన కార్మికులు ,వి ఓ ఏ లు ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్ల తో పాటు అనేక రకాల పార్ట్ టైం గౌరవ వేతన ఉద్యోగుల వేతనాల పెంపు కోసం, హమాలీ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. సిఐటియు మండల కన్వీనర్ గా బచ్చలకూర స్వరాజ్యం, తో పాటు 25 మంది కమిటీ సభ్యులను ఈ మహాసభ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాంబాబు, కోల ఆంజనేయులు, బండారు గురవమ్మ ,బచ్చల కూర స్వరాజ్యం, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జె విజయలక్ష్మి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కె సైదా, ఎం వెంకన్న, డి నాగరాజు, డి రవి, జి వెంకటేశ్వర్లు, కె ఈదయ్య, జె నరేష్, నాగరాజు, బి మంగమ్మ ఎల్ స్వప్న, ఎస్ ధనలక్ష్మి, జి ధనమ్మ, ఎన్ శేఖర్, సతీష్, సురేష్,హుస్సేన్, జి కనకయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కస్తాల తులసమ్మకు ఘన నివాళులు



*వైరా రూరల్ నవంబర్ 9 (ప్రభాత వార్త)*

రిటైర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో కస్తాల వెంకటేశ్వరరావు మాతృమూర్తి కస్తాల రామ తులసమ్మ అకాల మరణానికి చింతిస్తూ వైరా మండలం కొండ కుడిమ గ్రామంలోని వారి నివాసంలో బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ముత్తమాల ప్రసాద్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య జిల్లా నాయకులు గాజుల నరసింహారావు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కోటి తదితరులు రామతులసమ్మ గారికి ఘనంగానివాళులర్పించారు

## ఆర్ సి,పెండింగ్ డి ఏ లను వెంటనే ప్రకటించాలి

*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పి ఆర్ సి,పెండింగ్ లో ఉన్న 5 డి ఏ లు,బిల్లు లను వెంటనే చెల్లించాలని యూటియఫ్ జిల్లా కోశాధికారి వి.రాంబాబు, జిల్లా కార్యదర్శి పి.సురేష్,వి.శ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ముచ్చర్ల లో యూటీ ఎఫ్ కామేపల్లి మండల 12 వ, మహాసభ యన్.శ్రీనివాసరావు అధ్యక్షత న జరిగింది.మండల ప్రధాన కార్యదర్శి జే.వెంకటేశ్వర్లు కార్యదర్శి నివేదికను ప్ర వేశ పెట్టారు.అనంతరం మండల నూత న కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా యన్ శ్రీనివాసరావు,ప్రధా న కార్యదర్శిగా జే.వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షు లు గా యం.రవి,యం. భవాని,కోశాధికారి గా యం.మోహనరావు,కార్యదర్శులు గా సిహెచ్ వెంకన్న,లీలా వినోద,డి.మల్చూరు ఆడిటర్ బి.వేణు ను ఏ కగ్రీవంగా ఎన్ను కున్నారు.ఈ సందర్భంగా బదిలీ అయిన, సీనియర్ టీచర్స్ ని సన్మానించడం జరి గింది.ఈ మహా సభలో సీనియర్ నాయ కులు యం.నరసింహారావు.యం.రమణ, టి.శేషయ్య,సుధాకర్,సైదులు,కె వి కృష్ణా రావు లు పాల్గొన్నారు.

## కెప్టెన్ బంజర లో వైభవంగా అయ్యప్ప స్వాముల పడిపూజ



*కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రా మంలో ఆదివారం అత్యంత వైభవంగా అయ్యప్ప దీక్షస్వాముల పడిపూజ జరి గింది.మణికంఠ పీఠం ఆధ్వర్యంలో జరిగి న ఈ కార్యక్రమానికి తొలుత అయ్యప్ప స్వామిని గ్రామ పురవీధులలో భజనలతో ఊరేగింపు జరిపారు.అనంతరం పడిపూ జ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగం గా గట్ల వెంకన్న గురు స్వామి 18వ,పడి సందర్భంగా ఘనంగా సన్మానించారు.అ నంతరం అయ్యప్ప దీక్ష స్వాములచే హోమగుండం ప్రవేశం జరిగింది.ఈ కార్యక్రమంలో గురు స్వాములు కన్నమాల వెంకటేశ్వర్లు, భాగం రామారావు,కన్నమా ల రాంబాబు, కామ వెంకన్న,ఉపేందర్, రవి,ని ఖిల్, కిషోర్ స్వామి,రాజేష్,ప్రశాంత్, తిరపయ్య,నాగేంద్ర,యాదగిరి,సద్గురు గణేష్,ఆది లక్ష్మి ్మ,భార్గవి మాత తదితరు లు పాల్గొన్నారు.అయ్యప్ప నామస్మరణతో కెప్టెన్ బంజర గ్రామం మారి మోగిపోయిం ది.



## నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం

*పెద్దవూర నవంబర్ 9 ప్రభాతవార్త*

మండల పరిధిలోని ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ తరఫున అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం 10:30 గంటలకు కార్యక్రమం ఉంటుందని ఎంఈఓ తరి రాము ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## దేవాలయ భూముల అన్యాకాంతం పై రాజీ లేని పోరాటం



*కోదాడ, నవంబర్ 9, ప్రభాతవార్త:*

దేవాలయ భూముల అన్యాక్రాంతం పై సిపిఐ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి బత్తినేని హనుమంతరావులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కోదాడ ఖమ్మం జాతీయ రహదారి పక్కన ఉన్న అమరావతి తమరబండపాలెం బాలాజీ దేవాలయ భూమిలో అక్రమంగా ఇంటిని నిర్మిస్తున్న స్థలాన్ని మీడియా ముందు పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. పూర్వీకుల నుండి అమరావతి లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయానికి రెండు ఎకరాల 13 కుంటలు, తమ్మర బండ పాలెం, బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి రెండు ఎకరాల 16 గుంటల భూమి ఉందన్నారు. కాగా గత కొన్నేళ్ల క్రితం ఆక్రమణలకు గురి అయితే సిపిఐ పక్షాన పోరాడి ఆ దేవాలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడామన్నారు. కాగా ఇటీవల ఓ వ్యక్తి అమరావతి లక్ష్మీ ్మనరసింహస్వామి ఆలయ భూమిలో అక్రమ నిర్మాణం చేపట్టారన్నారు. ఆలయ భూమిలో మున్సిపల్ అధికారులు ఇంటి నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారనీ ప్రశ్నించారు. లక్షల రూపాయల విలువ చేసే ఆలయ భూములను ప్రభుత్వం అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ కట్టడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సిపిఐ పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఆలయ భూములు పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి అంచనాకు..గ్రామసభలు.

*.ఏన్కూరు, నవంబర్ 09, ప్రభాతవార్త*

ఉపాధి హామీ చట్టం..లేదా జాతీయ గ్రామీణ ఉపాధి పథ కం అని కూడా ప్రసిద్ధి పొంది.. ఏటా వేల సంఖ్యలో కూలీలు..పనులలో పాల్గొ ని ఉపాధి పొందుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 202627ఆర్థిక సంవత్స రానికి పనులు గుర్తింపు కోసం గ్రామ సభలు జరుగుతున్నాయి.స్థానిక ఎన్నికల కార ణంగా ఆలస్య మైననా..ఇప్పుడు మళ్లీ ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ఉపాధిహా మీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించడానికి.. ఆమోదించడానికి గ్రామ స భలు నిర్వహిస్తున్నారు. ఈ సభల్లో గ్రామ సభలో తమ అవసరాలు అనుగుణంగా ఏపనులు అవసరమో చర్చించు కొని..వాటిని తీర్మానిస్తారు.

పథకం మొత్తములో 266 పనులు జాబితాలో ఉన్నాయి.ఇంకుడు గుంతలు..పశువుల షెడ్లు. కోళ్ల ఫారం..భూ అభివృద్ధి.. భూగర్భ జలాల పెంపు పనులకు ప్రాధాన్య మిస్తున్నారు. అంచనా విలువలతో పాటు పనుల సంఖ్య.. అవసరమ య్యే కూలీల పని దినాలను గుర్తిస్తారు. గుర్తించిన పనులు ఆ ఏడాదిలోనే పూర్తయ్యాలా చ ర్యలు తీసుకోవాలి. ఈ ఏడాది ఇందిరమ్మ ఇ ళ్ల నిర్మాణ పనులలో సైతం కూలీల సాయం తీసుకొవచ్చని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఒక ఇంటికి 90 రోజులు పని దినాలు కల్పించాలని నిర్ణయించింది.

ఉ ద్యాన పంటలకు సంబంధించిన రైతులకు గుంతలు..మొక్కలు నాటడం..నిర్వహ ణ కోసం పనులు గుర్తించవచ్చు.భూగర్భ జలాల పెంపునకు సంబంధించి సేద్యం కుంటలు..సరిహద్దు కందకాలు..ఇంకుడు గుంతలు..భూ అభివృద్ధి పనులు..ముళ్ల కంపల తొలగింపు..మట్టి రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యమి స్తున్నారు.పంట కాలవలకు ప్రాధాన్యం ఇవ్వాలని




## ఘనంగా పరిశుద్ధ త్రిత్వ లూథరన్ చర్చ్ నందు యువజన ఆదివారం



*హాలియా (నాగార్జునసాగర్) ప్రభాతవార్త*

నవంబర్ 9 యువత దైవచింతను కలిగి ఉండాలని అడుగుల చినదాసు అన్నారు. ఆదివారం యూత్ సండే సందర్భంగా సాగర్ హిల్ కాలనీలో ఉన్న త్రిత్వ లూథరన్ చర్చిలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నదాసు దైవ సందేశం అందిస్తూ యువత చెడు మార్గాలకు పోకుండా దైవచింతను కలిగి ఉండి సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. యేసు చూపిన మార్గంలో యువత నడిచి భావితరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రారంభ ప్రార్థనను కుమారి సుజాత, కార్యక్రమాన్ని నడిపించిన కే. శామ్యూల్ చార్లెస్ ఆరాధన. నడిపించిన డాక్టర్ సిహెచ్ నిహారిక ఈ కార్యక్రమం లో సంఘ కాపరి ఈ రమేష్ బాబు సంఘ అడ్మిన్ డి కోటేశ్వరావు సంఘ ట్రెజరర్ తదితరులు పాల్గొన్నారు

## పెరిగిన చలి తీవ్రతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

*పెద్దవూర నవంబర్ 9 ప్రభాతవార్త*

పెరిగిన చలి తీవ్రతతో ఒక్కసారిగా వాతావరణం మార్పుతో గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో చలి తీవ్రత పెరిగింది. మధ్యాహ్నం ఎండ సాయంత్రం చలితో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రజలు చీకటి అయ్యిందంటే బయటకు వెళ్లలేక పోతున్నారు. సాయంత్రం నుంచే ప్రజలు ఇళ్లకే పరిమితమవుతున్నారు. ఉదయం 8 గంటల వరకు చలికి వణికి పోతున్నారు. అక్కడక్కడ పొగమంచు రావడం తో రోడ్ల మీద వెళ్లే వాహన చోదకులు ఇబ్బందులు పడుతున్నారు.

## వెంకటరమణారెడ్డికి ఘన నివాళి



*త్రిపురారం, నవంబర్ 9. ప్రభాతవార్త:*

త్రిపురారం తాజా ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డిల ప్రధమ కుమారుడు అనుముల వెంకటరమణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన దశదినకర్మల్లో పాల్గొన్న సీఎల్పీ మాజీ నేత కుందూరు జానారెడ్డి, ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మృతుని చిత్రపటానికి పూ లమాల లు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియాఏ ఎం సి చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, నిడమనూరు ఏఎంసి వైస్ చైర్మన్ బుసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,నాయకులు మేరెడ్డి వెంకట్ రాహుల్, ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, అంబటి సోమయ్య, భగవాన్ నాయక్, మట్టారెడ్డి, అనంతరెడ్డి, మైలారుశెట్టి సైదయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు. పెద్దదేవుల పల్లి గ్రామానికి చెందిన సింగం మంగమ్మ భర్త సింగం వెంకటయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడంతో ఆయన కుటుంబాన్ని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యుల్ని ఓదార్చి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. చలకుర్తి మాజీ ఎమ్మెల్యే గుండెబోయిన రామ్మూర్తి యాద వ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబటి రాము, కసిరెడ్డి నరేష్, గుండెబోయిన న కోటేష్, సాంబయ్య తదితరులున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

చండూరు, 9 నవంబర్, ప్రభాతవార్త: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో వివిధ గ్రామాలకు చెందిన 9 మందికి మంజూరు అయినా రూ.191500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోరి మీ ఓంకారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల ప్రజల పాలిట ఒక వరం లాంటిదని దీని కోసం ప్రజలు ఇబ్బంది పడకుండా ఎమ్మెల్యే కోమటిరెడ్డి



రాజగోపాల్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి, ఎప్పటికప్పుడు సీఎం సహాయనిధి దరఖాస్తు ఫారాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి నేరుగా హైదరాబాద్ పంపించి మంజూరు చేయిస్తున్నారని,అట్టి చెక్కులను పార్టీ నాయకుల ద్వారా లబ్ధిదారులకు అంద చేస్తున్నారని, అందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడసనబోయిన యాదయ్య ,మాజీ ఎంపీటీసీ బొమ్మర గొని యాదయ్య ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోము లింగ స్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలకంఠం సాయిలు, పడసనబోయిన నగేష్ సాయం లోకి ,శివ ,వెంకటయ్య, పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో సునీతమ్మ గెలుపు తథ్యం



హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 9, ప్రభాత వార్త : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజ కవర్గ ఉప ఎన్నిక ల్లో మాజీ ఎమ్మెల్యే దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతమ్మ గెలుపు తద్యమని హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కొన్ని రోజులుగా హుజూర్ నగర్ ని యోజకవర్గ బిఆర్ఎస్ నాయకు లు జూబ్లీహిల్స్ లోని బోరబండ డివిజన్ లో మాగంటి సునీతమ్మ కు మద్దతుగా ప్రచారం నిర్వహి స్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడు తూ రేవంత్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కరిం చడంలో పూర్తిగా విఫలమైంద న్నారు. మాజీ సీఎం కేసీ ఆర్ నేతృత్వంలోని గత బిఆర్ ఎస్ ప్రభుత్వం లో జూబ్లీహిల్స్ నియో జకవర్గం లో ఎన్నో అభి వృద్ధి సంక్షేమ పథకాల అమలు చేయ డం జరిగిందన్నారు. ఈ విష యం లో బోర బండ ప్రాంతం లో ఇంటింటికి వెళ్లి కారు గుర్తు కు ఓటు వేసి మాగంటి సునీత మన గెలిపించి ప్రభుత్వ వైఫల్యాలపై ను సరైన బుద్ధి చెప్పాలని కోరా మన్నారు. ఈ ప్రచారం లో ప్రజ ల్లో విశేష స్పందన కనిపించింద న్నారు నవంబర్ 11న జరిగే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో నిశ్శబ్ద విప్లవంతో గులాబీ జెండా ఎగర డం ఖాయమని ఆయన పేర్కొ న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ ఎస్ నాయకుల పై అక్రమ కేసు లు బనాయించి అడ్డదారిలో గెల వాలని ఎంత ప్రయత్నించినా జూబ్లీహిల్స్ ప్రజలు కచ్చితంగా గులాబీ జెండా ను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మాజీ మార్కెట్ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, నాయకులు అరిబండి సురే ష్, కిష్టపాటి అంజిరెడ్డి, సయ్యద్ అబ్దుల్ నబి, మాశెట్టి శ్రీహరి సై దులు, సుదర్శన్ గురవయ్య, నాగరాజు, ఎండి మునిర్, రాజే ష్, అశోక్ సతీష్, గోపి, అలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నా రు

## వైభవంగా సూర్యఅర్చనలు హోమములు



మేళ్ళచెర్వు నవంబర్ 09 ప్రభాత వా స్థానిక శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి శ్రీగోదా భూనీళ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ అయ్యప్ప స్వామి, శ్రీ షిరిడి సాయి బాబా, శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి, శ్రీ దుర్గాదేవి, శ్రీగణపతి ఆలయాలలో శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రియా నగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీ కోదండరామ స్వామి, శ్రీకృష్ణాఆలయం, శ్రీ విజయ గణపతి ఆలయాలలో ఆదివారం కార్తీక మాసోత్స వ కార్యక్రమాలలో భాగంగా సూర్యదేవునికి సహస్రనామ అర్చనలు, హోమములు, ఆకాశ దీపోత్స వములు అభిషేకములు, మంగళ హారతులు, దీప ప్రార్ధనలు గోమాతకు పూజలు దైవ నామ స్మరణ భజనలు, గుడి సేవలు, అన్న ప్రసాద వితరణ అనేక ఆరాధనలు, విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్య నిర్వహణాధికారి నాగెళ్ళ శంభి రెడ్డి, చైర్మన్ : చాగంరెడ్డి శంబిరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తి శర్మ, శివ విష్ణు వర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయి మహేష్ శర్మ, యాతవాకిళ్ళ భానుకిరణ్ శర్మ, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, స్వర్ణయాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్ కుమారాచార్యులు, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల సర్సింహా రెడ్డి, తో పాటు అధిక సంఖ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మునుగోడు వార్త

## మృతురాలి కుటుంబానికి గౌడ సంఘం నాయకుల పరామర్శ



చండూరు, 9 నవంబర్, ప్రభాతవార్త: చండూరు మున్సిపల్ లో గల 7వ వార్డులో తాందారి బుచ్చమ్మ మరణించగా, చండూరు గౌడ సంఘం అధ్యక్షుడు బోడ లవకుమార్ గౌడ్ సూచన మేరకు ఆదివారం గౌడ కుటుంబ సభ్యుల కమిటీ ఆధ్వర్యంలో ఆమె పార్దివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పరామర్శించిన వారిలో గౌడ సంఘం కమిటీ సభ్యులు గౌరవాధ్యక్షుడు వడ్డేపల్లి గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముగుదాల శేఖర్ గౌడ్, కోశాధికారి బొల్లెపల్లి రాజు గౌడ్, గౌరవ సలహాదారులు మాధగోని ఆంజనేయులు గౌడ్, పాలకూరి కిరణ్ గౌడ్, సరికొండ రమేష్ గౌడ్, మోగుదాల వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ గురిజ మహేష్ గౌడ్, గౌడ కుటుంబ సభ్యులు అనంత రాములు గౌడ్, ముగుదాల వెంకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చమ్మకు నివాళులర్పించిన కొండ వెంకన్న

చండూరు, 9 నవంబర్, ప్రభాతవార్త



చండూరు మున్సిపాలిటీ పరిధిలో కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షుడు చాందారి యాదయ్య తల్లి బుచ్చమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొండా వెంకన్న ఆదివారం బుచ్చమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మగుదల వెంకటేశం, తాండరి కొండయ్య, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామికి పూజలు ... అన్న ప్రసాద వితరణ

కొండమల్లేపల్లి 9 నవంబర్, ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన ఊరే నరేష్ నాగలక్ష్మి ్మ దంపతుల కుమారుడు జీవన్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం చౌరస్తా లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి భజన కీర్తనలతో అభిషేకం నిర్వహించారు. అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు మారం జైపాల్ రెడ్డి ఇందిరా దంపతులు అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆ దంపతులను గురుస్వామి చిట్టిడి ప్రభాకర్ రెడ్డి అయ్యప్ప స్వాములతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కందుల వెంకట్ రెడ్డి స్వామి గోవర్ధన్ రెడ్డి స్వామి, పురహితులు దేరం జయప్రకాష్ శర్మ, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడు ఊరే జనార్ధన్ ధనమ్మ, కుంభం యాదగిరి గౌడ్ స్వామి, ప్రసాద్ స్వామి, గుమ్మడవల్లి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో మృతి చెందిన వెంకటేష్ గౌడ్‌కు నివాళులు

గట్టుప్పల్ (మర్రిగూడ), నవంబర్ 8: మర్రిగూడ మండలం అజిలాపురం గ్రామానికి చెందిన మాదగోని వెంకటేష్ గౌడ్ (38) విద్యుదా ఘాతంతో మృతి చెందిన ఘటనపై గ్రామమంతా దుఃఖసంద్రంలో మునిగిపోయింది. మాల్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఉదయం నూతన ఇంటి నిర్మాణ పనులు జరుగుతుండగా, పైభాగంలో ఉన్న విద్యుత్ తీగలు తగిలి వెంకటేష్ గౌడ్ అక్కడికక్కడే మృతి చెందారు. ఈ నేపథ్యంలో అజిలాపురం గ్రామంలో వెంకటేష్



గౌడ్ పార్థీవ దేహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ !! "వెంకటేష్ గౌడ్ మరణం కుటుంబానికి భరించలేని నష్టం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ప్రభుత్వంచే కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందాలి" అని కోరారు. తరువాత జరిగిన అంతిమయాత్రలో మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్‌తో పాటు గ్రామ ప్రజలు, బంధుమిత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని దుఃఖం వ్యక్తం చేశారు.

## కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో రాణించిన పార్వతి

కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త: కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామానికి చెందిన జర్పల పార్వతి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో రాణిం చింది. అరుదైన ఘనతను సాధించి పీహె చ్డీ డిగ్రీని అందుకున్నారు. అందుకు సం బంధించిన వివరములు ఇలా ఉన్నాయి. మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్‌లోని చైతన్య డీమ్డ్ టు బి యూనివ ర్సిటీ జరపల పార్వతి కి ఇంజనీ రింగ్ (కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్) విభాగంలో పిహెచ్‌డి డిగ్రీని ప్రదానం చే సింది. ఆమె తన పరిశోధన సిద్ధాంతం "మెషిన్ లెర్నింగ్ బేస్డ్ ఎర్లీ డిటెక్షన్ ఆఫ్ బ్రెయిన్ స్ట్రోక్ యూసింగ్ రీల్ టైం బయో ఎలక్ట్రికల్ సిగ్నల్స్ " అనే తన పరిశోధన సిద్ధాంతానికి ఆమె ఈ ఘనత ను సాధించారు. ఆమె తన పరిశోధన డా క్టర్ ఈ.సాయికిరణ్ పర్యవేక్షణలో జరిగిం ది. ఈ డిగ్రీని అధికారికంగా విశ్వవిద్యాల య రిజిస్ట్రార్ ఆచార్య యం.రవీందర్ ప్రదానం చేశారు.

# పత్తి కొనుగోళ్లలో ఆంక్షలను తొలగించాలి

## రైతుసంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల



**కట్టంగూర్, నవంబర్ 9, ప్రభాతవార్త,** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోళ్లలో రైతులను ఇబ్బం దులకు గురిచేస్తున్న ఆంక్షలను వెంటనే తొలగించి పత్తి కొనుగోళ్ల ను వేగవంతం చేయాలని ఏఐకేఎస్ తెలంగాణ రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో రైతు సంఘం నాలుగో మండల మహాసభను నిర్వహిం చారు. ఈ మహాసభకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలోని మోడీ అనంతరం ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించడం మాత్రమే కాకుండా, రైతులను ఇబ్బందులు పెట్టేందుకు అనేక నిబంధనలు పెట్టిందన్నారు. రైతులు ఎండనక వాననక పత్తి పంట పండిం చడానికి తీవ్రకష్టాలు పడుతున్నా కొనుగోళ్లలో సాంకేతిక ఆంక్షలతో నెట్టేస్తున్నారని తెలిపారు. కపాస్కిసాన్ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేయడం, తేమ శాతం 10 లోపే ఉండాలని నిబంధన పెట్టడం, ప్రతి ఎకరాకు కేవలం 7 క్వింటాళ్ల వరకే కొనుగోలు పరిమితి విధించడం వల్ల పత్తి రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ పద్ధతి,కపాస్ కిసాన్ యాప్ను రద్దు చేసి, ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేయాలని, తేమ శాతం పరిమితిని 20 శాతానికి పెంచాలని, రైతులను ఇబ్బంది పెట్టే ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలన్నారు. లేనిపక్షంలో సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి బహిరంగ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎన్న నర్సిరెడ్డి, అధ్యక్షులు మురారి మోహన్ ఉపాధ్యక్షులు నంద్యాల అనంతరెడ్డి, ఉపాధ్య క్షులు గద్దపాటిఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి పెంజర్ల కృష్ణ, సహాయ కార్యదర్శి మారబోయిన లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి ఊటుకూరి సుజాత, సభ్యులు మారెడ్డి రఘురాంరెడ్డి, వంగూరు ఎల్లయ్య, కంచర్ల సాగర్, రెడ్డి గండమల్ల బిక్షం, కొరివి దుర్గయ్య, తుల బిక్షమయ్య, చింతల చలపతి రెడ్డి, వనం సుందర్. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, రైతు సంఘం నాయకులు. ఊట్కూరు యాదయ్య, జాల ఆంజనేయులు, లక్ష్మి నారాయణ, తూల బిక్షమయ్య పాల్గొన్నారు.

# ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి



**కట్టంగూర్, నవంబర్ 9, ప్రభాతవార్త,** మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై కార్మికవర్గ హక్కుల సాధన కోసం కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సాందీపని స్కూల్ లో సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశం పొన్న అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం ఐక్యంగా సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించు కున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక వర్గాన్ని పెట్టుబడుదారులు మరింత దోపిడీ చేసుకోవడానికి అవకాశం ఇచ్చిందని విమర్శిం చారు. నవంబర్ 29, 30 తేదీలలో నల్లగొండలో జరిగే సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు, మధ్యాహ్న భోజన జిల్లా కమిటీ సభ్యురాలు మాచర్ల యాదమ్మ, మండల అధ్యక్షులు కంకణాల శోభారాణి, బజారు హమాలీ పల్స నాగయ్య, ఆశా మండల అధ్యక్ష కార్యదర్శులు, చౌగోని ధనలక్ష్మి, భూపతి రేణుక, భవన నిర్మాణం మండల నాయకులు ఉట్కూరు యల్లేష్, గద్దపాటి యల్లయ్య, హమాలీ నాయకులు ఉట్కూరు శ్రీకాంత్, కొంపెల్లి నాగరాజు, గ్రామ పంచాయతీ నాయకులు కత్తుల రామలింగయ్య, డ్రైవర్స్ యూనియన్ కృష్ణయ్య, రవి, మురముురాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో కట్టంగూర్ సీఐటీయూ సమన్వయ కమిటీ కన్వీనర్ గా చెరుకు జానకిని, శ్రామిక మహిళ మండల కన్వీనర్ గా అబ్బాగోని సంతోషను ప్రకటించారు.

# గుండ్రాంపల్లి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన సన్నాహక సమావేశం

## పూర్వ విద్యార్థుల భవిష్యత్ కోసం ప్రణాళి!!

## ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల కల్పనపై చర్చ





**చిట్యాల రూరల్, నవంబర్ ౦9, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసం, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఆదివారం స్థానిక రైతు వేదికలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చెన్నూరు నర్సింగరావు ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమావేశంలో 2015-16 విద్యాసంవత్సరం నుండి 2024-25 వరకు పాఠశాలలో విద్యనభ్యసించిన విద్యార్థుల కోసం ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని, అందుకు డిసెంబర్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని గ్రామస్తులు, నాయకులు, యువకులు చర్చించి నిర్ణయించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత విద్యను పూర్తి చేసి, స్వయం ఉపాధి లేదా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలను పొందేలా కృషి చేయడం, ఇందుకోసం ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ ద్వారా సహకారం అందించాలానే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని చేపట్టాలని అనుకున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఉన్నత చదువులు కొనసాగిస్తున్న విద్యార్థులకు మార్గనిర్దేశనం, చదువు ఆపేసిన పూర్వ విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించేలా ప్రోత్సహించాలని సమిష్టిగా నిర్ణయించామని తెలిపారు. అంతేకాక గ్రామంలోని ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల భవిష్యత్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయుడు వెంకట్ రావు, పలువురు గ్రామస్తులు, నాయకులు పూర్వ విద్యార్థులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.




# కొండా వెంకటేశం గౌడ్ భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్



**నకిరేకల్ .ప్రభాతవార్త. నవంబర్ ౦9** తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో 17వ వార్డు చెందిన కల్లుగీత కార్మికుడు కొండ వెంకటేశం తండ్రి వీరయ్య అకాల మరణం చెందినాడు అతని మృత దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించిన వారిలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు . జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ , నకిరేకల్ మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యుడు గుడుగుంట్ల బుచ్చి రాములు . నకరేకల్ కల్లుగీత సహకార సంఘం మాజీ డైరెక్టర్ కొండ యాదయ్య సిఐటియు నాయకుడు ఒంటెపాక వెంకటేశ్వర్లు కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఒంటెపాక కృష్ణ పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ లో బుడిగె జాహ్నవికి సీటు విద్యా కుసుమానికి పలువురి అభినందనలు

**కట్టంగూర్, నవంబర్ 9, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బుడిగె సైదులు గౌడ్ అనూష దంపతుల కుమార్తె విద్యార్థిని బుడిగె జాహ్నవికి ఎంబిబిఎస్ లో సీట్ లభించింది. సిద్దిపేటలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గవర్నమెంట్ కోటాలో సీట్ పొందింది. కాగా జాహ్నవి ఇటీవల జాతీయస్థాయిలో నిర్వహించిన నీటి పరీక్షలో రాష్ట్రస్థాయిలో 904 ర్యాంక్ సాధించిన విషయం విధితమే. కాగా జాహ్నవి ఇంటర్మీడియట్ లో బైపీసీ విభాగంలో 990 మార్కులు సాధించింది. పదవ తరగతిని నల్గొండ పట్టణంలోని ఎస్సార్ పాఠశాలలో చదివి 10/10 జిపిఎస్ సాధించింది. ఇంటర్మీడియట్ ను హైదరాబాద్ పట్టణంలోని ఎల్బీనగర్ లోని శ్రీ చైతన్య కళాశాలలో బైపీసీ విభాగంలో చదివి 990 మార్కులు పొంది రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించింది. కాగా నిరుపేద కుటుంబంలో పుట్టి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించడంతోపాటు ప్రభుత్వ మెడికల్ సీటు పొందడంపై కుటుంబసభ్యులు, గ్రామస్తులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నకిరేకల్. ప్రభాతవార్త. నవంబర్0 9**



జూబ్లీహిల్స్ నియెజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ చెయ్యి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రహమత్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ లో ర్యాలీ గా ప్రచారన్ని నిర్వహించిన., రహమత్ నగర్ డివిజన్ ఇంచార్జీ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ , భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి . నాయకులు పాల్గొన్నారు

# తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్గొండ జిల్లా సమ్మేళనం

## సాహిత్యం అభ్యుదయ సమాజాన్ని కాంక్షించాలి

**నల్గొండ టౌన్ నవంబర్ ౦౯, ప్రభాతవార్త:** నల్లగొండ పట్టణంలోని యుటిఎఫ్ భవన్ లో ఆదివారం రోజున గ్రంథాలయ ఉద్యమకారులు వట్టి కోట ఆళ్వారు స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా తెలంగాణ సాహితీ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సాహిత్య సమ్మేళనంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త సుంకిరెడ్డి నారాయణరెడ్డి.. మాట్లా డుతూ.. సమాజంలో అనివార్యంగా వస్తున్న మార్పులను సాహిత్యకారులు స్వాగతించాలని అన్నారు. నేటి తరం విద్యార్థులు సమకాలీన సాహిత్యంపై జరుగుతున్న సాహిత్య సదస్సులకు సమావేశాలకు హాజరై నూతన విషయాలను తెలుసుకోవాలి అన్నారు. సాహిత్య సృజనలో పుస్తకాల ముద్రణలో, ఆ పుస్తకాలను పాఠకు లకు చేర్చడంలో వస్తున్న నూతన విధానాలను అందిపుచ్చు కోవాలన్నారు. సమాజంలో విలువలను పరిరక్షించేది సాహిత్యమే అన్నారు. తెలంగాణ సాహితీ చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. పాఠశాల స్థాయి పిల్లలనుండి యూనివర్సిటీ స్థాయి విద్యార్థుల వరకు తెలంగాణ సాహిత్య సమావేశంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్య క్రమంలో తెలంగాణ జీవకవి మునాస్ వెంకట్ మాట్లాడుతూ.. వట్టి కోట అల్వార్ స్వామి యాదిలో నిర్వహిస్తున్న తెలంగాణ సాహితీ సాహిత్య సదస్సు వట్టి కోట స్ఫూర్తిని ముందు తరాలకు అందిస్తుంది అన్నారు. గ్రంథాలయ ఉద్యమకారుడుగా, పుస్తక ప్రచురణ కర్తగా, ఆంధ్ర మహాసభ నాయకుడిగా వట్టి కోట ఆల్వార్ స్వామి కృషిని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు అన్నారు. ప్రజల మనిషి గంగు వంటి నవలల ద్వారా ఆనాటి సమాజాన్ని




రికార్డు చేశారని కొనియాడారు. మధ్యాహ్నం జరిగిన సెషన్ లో నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాదయ్య విద్య సమాజం అనే అంశంపై ప్రసంగించారు. ఏ సమాజం అభివృద్ధి చెందాలన్నా విద్యారంగం అభివృద్ధి చెందాలని, అందుకోసం సమాజం ఉపాధ్యాయులు కృషి చేయాలని యాదయ్య ఆకాంక్షించారు. ప్రశ్నించడం ఆలోచించడం నేర్పడం ద్వారా నిజమైన విద్యా చైతన్యం కలుగు తుంది అన్నారు. పిల్లలను విద్యా వంతులను చేయడం అంటే సృజన శీలురుగా తీర్చిదిద్దడమే అన్నారు. ఉపాధ్యాయులు జాతి నిర్మాతలు కనుక ఏమాత్రం నిరక్ష్యం వహించిన దేశం తీవ్రంగా నష్టపోతుందన్నారు. మంచి సమాజం నిర్మితం కావాలంటే మంచి ఉపాధ్యాయుల తోడ్పాటు ఎంతో అవసరం అన్నారు. అనంతరం డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య వట్టి కోట ఆల్వార్ స్వామి రచించిన ప్రజల మనిషి నవలపై ప్రసంగించారు. 1930 వ దశకములో నిజామాబాద్ ప్రాంత చరిత్రను ప్రజల మనిషి ఆవిష్కరించింది అన్నారు. ఆనాడు ఆంధ్ర మహా సభ నిర్వహించిన పాత్ర, మతమార్పిడులు, గ్రామాలలో దొరల కరణాల దౌర్జన్యం, నిజాం ప్రభువు నిరంకుశ వైఖరి తదితరు అంశాలను వట్టికోట అల్వార్ స్వామి ప్రజల మనిషి నవలలో కళ్ళకు కట్టినట్లు చిత్రీకరించారన్నారు. తెలంగాణ సాహితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కుకుడాల గోవర్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చోల్లేటి ప్రభాకర్ సామాజిక సేవకులు అద్దంకి కృష్ణమాచార్య ప్రముఖ కవి విమర్శకులు మేరెడ్డి యాదగిరి రెడ్డి, బైరెడ్డి కృష్ణారెడ్డి, తెలంగాణ సాహితి రాష్ట్ర సహాయ కార్యదర్శి డాక్టర్ సలీమా, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏభూషి నరసింహ, యోగ గురువు మాదగాని శంకరయ్య, టీఎస్ యూటిఎఫ్ రాష్ట్ర కల్చరల్ కన్వీనర్ నల్లా నర్సింహ, మునాసు వెంకట్, అంబటి వెంకన్న, డాక్టర్ పగడాల నాగేందర్, భ్రూంత ముత్యాలు, అంబటి వెంకన్న, మాదగాని శంకరయ్య, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ ఉప్పల పద్మ, డాక్టర్ సాగర్ల సత్తయ్య, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి బూర్గు గోపికృష్ణ, తరుణోజు భీష్మాచార్య, పుప్పాల మట్టయ్య, దాసరి శ్రీరాములు, టాప్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, గ్యార నరసింహ, పగిడిపాటి నరసింహ, కవి రచయిత ఎలికట్ట శంకర్రావు, కోమటి మధుసూదన్, భోధనం నర్సి రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన న్యాయ సేవల దినోత్సవము

## పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నాం

### న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తం

**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త నవంబర్ం 9** నల్గొండ లోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థల్లో జరిగిన కార్యక్రమంలో జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ( ఎన్ ఏ ఎల్ ఎస్ ఏ) రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ( టి ఎస్ ఎల్ ఎస్ ఏ) వారి ఆదేశాలతో న్యాయ సేవల దినోత్సవం పురస్కరించుకొని న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి పురుషోత్తం రావు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు సంస్థ ద్వారా వివరించడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు ప్రజలకు చట్టాలపై అవగాహనా కల్పిస్తున్నట్లు అయన తెలిపారు. లోక్ అదాలత్ నిర్వహిచడం, కుటుంబ వివాదాలను కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు. న్యాయ సహాయం అవసరం ఉన్న వాళ్ళు న్యాయ సేవ సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చు . ఈ నెల 15వ తారీఖున జరిగే ప్రత్యేక లోక్ అదాలత్ లో సివిల్ తగాదాలు, రాజి పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు



రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు మొదలగునవి పరిష్కరించుకోగలరని అయన కోరారు. పారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సహాయం అందిస్తూ న్యాయ సేవ అధికార సంస్థ కు మరియు ప్రజలకు మధ్యన వారధిగా పనిచేయాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ. కట్ట అనంత రెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎన్ .భీమార్జున్ రెడ్డి, న్యాయ సేవ అధికార సంస్థ నామినేటెడ్ మెంబెర్ కట్ట వెంకట్ రెడ్డి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఎం . లెనిన్ బాబు మరియు న్యాయ వాదులు , పారా లీగల్ వాలంటీర్లు, స్వచ్ఛంద సంసథల ప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకు చీరల పంపిణీ

**డిండి, నవంబర్ 9, ప్రభాతవార్త,**

డిండి గ్రామ పంచాయతీ తాజా మాజీ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న దంపతుల మొదటి కుమా రుడు మేకల శివ కుమార్ వివాహం చందనతో ఈనెల 16 ఆదివారం డిండి పట్టణంలోని విఏఎస్ ఫంక్షన్ హాల్లో జరగనున్న ఈ సందర్భంగా మేకల సాయమ్మ కాశన్న దంపతులు ఆదివారం డిండి గ్రామ పంచాయతీకి చెందిన మహిళా కార్మికులను పసుపు, కుంకుమలతో సత్కరించి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయమ్మ కాశన్న దంపతులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ మహిళా కార్మికులకు చీరలను అంద ేజేయడం సంతోషాన్ని కలగజేసిందని గ్రామాన్ని నిత్యం పరిశుభ్రంగా ఉంచే కార్మికులను మా కుమారుని వివాహం సందర్భంగా సత్కారించడం గొప్ప అనుభూతి ఇచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు.






# సమాచార హక్కు చట్టం అనేది సామాన్యులకు ఒక వజ్రాయుధం లాంటిది

## రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం వెంకట మధు



**నల్గొండ. ప్రభాతవార్త .నవంబర్ ౦౯** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులైన డాక్టర్ చంటి ముదిరాజ్ కు, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్ కు, రాష్ట్ర అధ్యక్షులైన సూర స్రవంతి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని నల్లగొండ జిల్లా పక్షాన చారుమతి చైల్డ్ కేర్ సెంటర్ లో కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంచడం జరిగినది. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఇకముందు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ఎన్నో విజయాలు సాధించాలని, మరెన్నో వసంతాలు జరుపుకోవాలని సామాన్యునికి సమాచారం అందజేయడంలో ఎప్పుడు మనం ముందుంటావని, సామాన్య ప్రజలకు ఇది వజ్రయించడం లాంటిదనితెలియజేయడం జరిగింది. మన సంస్థ రాష్ట్రంలో ప్రధానంగా ఉచిత విద్య, వైద్యం ఎజెండానే ధ్యేయంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నీలం వెంకట మధు, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధం వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బైరు రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళికతో జనగణన నిర్వహించాలి

## తాసిల్దార్ ఆర్. రామకృష్ణ

**తిప్పర్తి నవంబర్ 9 ప్రభాతవార్త**



ప్రణాళికతో జనగణన నిర్వ హించాలని తిప్పర్తి తాసిల్దార్ ఆర్. రామకృష్ణ అన్నారు మండలంలోని జనగణ కార్యక్రమంలో భాగంగా 2027 నిర్వహించి ఉన్న ఫ్రీ టెస్ట్ కార్యక్రమం అని మండలంలోని ఇండ్లూర్. మామిడాల. ఆరెగూడెం. ఎల్లమ్మ గూడెం. గోదావరి గూడెం. యాపలగూడెం. సర్వారం. మరి గూడెం. తిప్పర్తి. జంగారెడ్డి గూడెం. రామలింగాలగూడెం. రాయినిగూడెం. గ్రామపంచాయతీలలో జనగణమన ఫ్రీ టెస్ట్ కార్యక్రమం ను నవంబర్ 10వ తేదీ నుండి 30వ తేదీ వరకు చేయనున్నట్లు తెలిపారు సంబంధించి ఇందుకుగాను 35 మంది ఎన్యూమరెటర్లు . 6 మంది సూపర్వైజర్లు ఇట్టి జనగణ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. మండలంలో ని ప్రజలు జనగణ ఫ్రీ టెస్ట్ కార్యక్రమం సహకరించి విజయవంతం చేయాలని తాసిల్దార్ రామకృ తెలిపారు .

# చట్టాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి

**డిప్యూటీ లీగల్ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బి వెంకటేష్**

*భువనగిరి రూరల్ నవంబర్ 9 (ప్రభాతవార్త)*

:జాతీయ న్యాయ సేవల సాక్షరత దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ జయరాజు, కార్యదర్శి యం.ఉష్రశ్రీ సూచనల మేరకు ఆదివారం భువనగిరిలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ బి. వెంకటేష్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ఎన్.రాజశేఖర్, సి.హెచ్ సరిత న్యాయ సేవ సంస్థ చట్టం నవంబర్ 9న అమలులోకి వచ్చిన సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ చట్టం ద్వారా లోక్ అదాలత్ కేసుల పరిష్కారం, పోక్సో చట్టం, మాదక ద్రవ్య నిషేధం అట్టి నేరాలపై ఉన్న శిక్షలు, విద్యా హక్కు చట్టం, బాల్య వివాహాలు మొదలగు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో కళాశాల అధ్యాపకులు పాండు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సూపరింటెండెంట్ సాయిలక్ష్మి ,, సంస్థ సిబ్బంది నరసింహరావు, శ్రీనివాస్, రాజు, పాఠశాల, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




# భారీ మెజారిటీతో నవీన్ యాదవ్ గెలుపు కాయం

**భువనగిరి శాసనసభ్యులు:కుంభం**

*భువనగిరి రూరల్ నవంబర్ 9 (ప్రభాతవార్త :*

జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్ పరిధిలోని రహేమత్ నగర్,యూసఫ్ గూడ లోఅనిల్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి జరగాలంటే నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీ తో గెల్పించాలి కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, మాజీ మున్సిపల్ చైర్మన్ లు బర్రె జహంగీర్,పోతంశెట్టి వెంకటేశ్వర్లు,కూర వెంకటేష్,ఎండీ మజర్,పింగల్ రెడ్డి,రమేష్ తదితరులు పాల్గున్నారు.



# నవీన్ యాదవ్ ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించాలి

**బీసీ జేఏసీ**

*మిర్యాలగూడ, నవంబర్ 9 (ప్రభాతవార్త*




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని బీసీ జేఏసీ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, మురళీ యాదవ్ లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి ని గెలిపించుకొని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలన్నారు. బీసీలందరూ ఐక్యంగా నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు బీసీలంతా ఉద్యమిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు మలికంటి వెంకటయ్య, సూర్యాపేట జిల్లా మోకు దెబ్బ వర్కింగ్ ప్రెసిడెంట్ బోయపల్లి రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**: ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్**




*చౌటుప్పల్, నవంబర్ 9 (ప్రభాతవార్త*

డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ తెలిపారు. చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామ కూడలి ప్రాంతంలో ఆదివారం సాయంత్రం డ్రగ్స్ సైబర్ నేరాలపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మన్మథ కుమార్ మాట్లాడుతూ పర్సనల్ ఫోటోలు, వీడియోలు ఎవరితో షేర్ చేసుకోకూడదన్నారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, వీడియో కాల్ లో మాట్లాడితే ఫొటోస్ మార్ఫిడ్ చేసి సైబర్ నేరాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. మాయ మాటలతో ఎవరు మోసపోవద్దని, అపరిచిత వ్యక్తుల బెదిరింపులకు భయపడవద్దని, ఎవరికి కూడా తమ వ్యక్తిగత వివరాలను తెలుపవద్దని, వీడియో కాల్ అరెస్టులను నమ్మవద్దని, ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఉపేందర్ రెడ్డి తో పాటు పోలీసులు పాల్గొన్నారు.

# సీసీఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేయాలి

**బొంతల చంద్రారెడ్డి**

*చౌటుప్పల్, నవంబర్ 9 (ప్రభాతవార్త*

ప్రాధాన్యత క్రమంలో యుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొంతల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆదివారం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రారెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని, జిల్లాలోని కాళేశ్వరం, బస్వాపురం ప్రాజెక్టుల కు యుద్ధ ప్రాతిపదికన 500 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని, జిల్లాలోని ధర్మారెడ్డి పల్లి కాల్వ, పిల్లాయిపల్లి కాలువ, ఆసిఫ్ నగర్ కాలువ, రాచకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం ప్రాంతానికి సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . గత ప్రభుత్వం కూడా నిధుల కేటాయింపులో అలసత్వం ప్రదర్శించిందని, ఈ ప్రభుత్వమైనా టైం బాండ్ పెట్టి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సీసీఐ ద్వారా



ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయాలని, కసాన్ కిసాన్ యాప్ ద్వారా రైతాంగాన్ని ప్రభుత్వము ఇబ్బందులకు గ తో నిమిత్తం లేకుండా తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని, 72 గంటలలోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని చంద్ర రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ లు చీరిక సంజీవరెడ్డి, దోడ యాదిరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, కోట రామచంద్రారెడ్డి, గన్నేబోయిన విజయభాస్కర్, పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, రేకల శ్రీశైలం, తుమ్మల నర్సిరెడ్డి, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




# బడులు, బస్టాండ్ల వద్ద కుక్కల అంశంపై పాల్వంచ కార్టూన్ కోతుల సమస్యను ఎత్తి చూపే ప్రయత్నం

*రామన్నపేట, నవంబర్ 9 (ప్రభాతవార్త*





బడులు, బస్టాండ్ల వద్ద వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉందని, కుక్కల సమస్యకు పరిష్కారం చూపుతూ ఇటీవల దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే సందర్భంగా మరో సమస్య అయిన కోతుల బెడదను కూడా ఎత్తి చూపుతూ రామన్నపేట మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త, కవి, ఉపాధ్యాయుడు, కార్టూనిస్టు పాల్వంచ హరికిషన్ వేసిన కార్టూన్ ఆలోచింపజేసేదిగా ఉంది. ముఖ్యమైన ప్రాంతాలైన బడులు, బస్టాండులు, రైల్వేస్టేషన్లు, ఆట స్థలాలు తదితర జనావాస ప్రాంతాలలో కుక్కలను, నిబంధనల ప్రకారం కట్టడి చేయాలని సుప్రీం కోర్టు అన్ని రాష్ట్రాలకు ఆర్డర్ వేయడం మంచి నిర్ణయమని హరికిషన్ అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ అదే విధంగా తెలంగాణ లోని అన్ని ప్రాంతాలలో కుక్కల సమస్యతో పాటు కోతుల సమస్య కూడా తీవ్రంగా ఉందని ఆ సమస్యకు కూడా నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలని ఈ వ్యంగ్య చిత్రం ద్వారా కోరుతున్నట్లు సహృదయంతో కోర్టులు ప్రభుత్వాలు తగిన నిర్ణయం తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణలో ఇది కూడా సముచితమైన అంశంగా చూడాలని హరికిషన్ కోరారు.

# బట్టుగూడెంలో.. కొనసాగుతున్న ప్రతిష్ట మహోత్సవాలు

*బీబీనగర్, నవంబర్ 9 (ప్రభాతవార్త:*



మండలంలోని బట్టుగూడెం గ్రామంలో షిరిడి సాయిబాబా ఆలయంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కాటపల్లి భవాని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో శివలింగ ప్రతిష్టాపన లో భాగంగా ఆదివారం దాన్యాధివాసం పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సంజీవరెడ్డి నాయకులు శ్రీరామ నరసింహ్మా, గంగాదేవి జంగయ్య, నివాస్ రెడ్డి, రాములు, ఆలయ సిబ్బంది యశోద శ్రీనివాస్ , పురోహితులు విజయ్ కుమార్ శర్మ, శ్రీనివాస్ శర్మ రాజ్ కుమార్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ సెలెక్షన్స్

*మిర్యాలగూడ, నవంబర్ 9 (ప్రభాతవార్త*

స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్14, 17 బాల, బాలికల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ క్రీడా కారుల సెలెక్షన్స్ ఈ నెల 11న నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి దగ్గుపాటి విమల ఆదివారం తెలిపారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఉదయం 9గంటలకు ప్రారంభం కానున్న సెలక్షన్ కిహాజరయ్యే క్రీడాకారులుబోనోఫైడ్ సర్టిఫికేట్, ఆధార్ కార్డు వెంట తీసుకు రావాలని కోరారు. అండర్-14 విభాగంలో 01-01-2012 తర్వాత జన్మించిన వారు,అండర్-17 విభాగంలో 01-01-2009 తర్వాత జన్మించిన వారు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. ఇతర వివరాలకు డీఎస్ఎ బ్యాడ్మింటన్ కోచ్ రామక్రిష్ణ సెల్ 9948052108 నెంబర్ కి సంప్రదించవలసిందిగా ఆమె కోరారు.

## పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

రైతులకు మదర్ డైరీ నుండి రావలసిన పెండింగ్ పాల బిల్లులు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి నారీ పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం మిర్యాలగూడ నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని పిల్లుట్ల సైదులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలోని వేలాది మంది రైతులకు మదర్ డైరీ నుండి సుమారు 40 కోట్ల పాల బిల్లులు మూడు నెలల నుండి రాకుండా పెండింగ్లో ఉన్నాయని, వెంటనే చెల్లించాలని పాలకవర్గాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని బిల్లులు ఇప్పించాలని కోరారు.మోడీ ప్రభుత్వ నిరక్ష ్యం మూలంగా తెలంగాణ రాష్ట్రానికి రావలసిన యూరియా సకాలంలో రాకపోవడం కారణంగా రైతులు ఎరువుల షాపు దగ్గర గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుకు రెండు బస్తాలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న దుస్థితి ఏర్పడిందని, రైతులు యూరియా కోసం పడుతున్న తిప్పల అంతా ఇంతా కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా వ్యవసాయ అధికారులు రైతులకు సరిపడు యూరియా అందిస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి యూరియాను తీసుకురావలసిన



బాధ్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయటం హర్షించదగ్గ విషయమని, తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నికైన బిజెపి ఎంపీలు ఇద్దరు మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తెచ్చి వెంటనే బిల్లును అమలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు.ఈనెల 11న నల్లగొండలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాపుకు ప్రతినిధులంతా పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్. జటావత్ రవి నాయక్, పెంటమల్ల సుకన్య.రెమిడాల బిక్షం. పులమ్మ, సీతారాములు,రమేష్ బాబు, సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి. రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు




## వైద్య విద్యార్థినికి ఆర్థిక సాయం

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

ఎం బీ బీ ఎస్ లో సీటు సాధించిన పేద వైద్య విద్యార్థిని సబితకి ఆదివారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూ. 40వేల ఆర్థిక సహాయం చేశారు. తల్లి దండ్రులు కూలీ పనులు చేస్తుండగా చిన్న నాటి నుంచి ప్రభుత్వ విద్య చదివిన సబిత నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంకు సాధించి సిద్దిపేట ఆర్వీఎం మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. కళాశాల ప్రవేశ రుసుము చెల్లించే ఆర్థిక స్తోమత లేదని తెలిసిన ఉద్యోగుల సంఘం సభ్యులు నలభై వేల నగదును అందించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ సైదులు గౌడ్ మాట్లాడుతూ వైద్య విద్యలో సీటు సాధించిన సబితని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆమె వైద్య విద్య పూర్తయ్యే వరకు అవసరమైన సాయం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయుడు వీరశేఖర్, జర్నలిస్టు షేక్ ఆరిఫ్, మచ్చా వెంకటేశ్వర్లు, సైదా, హుస్సేన్, కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, వీరాంజనేయులు, జేఎల్ఎం రాగ్యా నాయక్, శ్రీనివాస్, చిలుక విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిజెపి నాయకుల ఆర్థిక సహాయం

*రామన్నపేట, నవంబర్ 9 ప్రభాతవార్త*



సిరిపురం గ్రామానికి చెందిన చలమల్ల శ్రీనివాస్ ఇటీవల ఆకస్మికంగా మరణించగా బిజెపి గ్రామ శాఖ ఆధ్వర్యంలో సేకరించిన 43,100 రూపాయలను ఆదివారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు శ్రీనివాస్ కుటుంబానికి అండగా ఉంటామని అండగా ఉంటామని ఇచ్చారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏళ్ల సంజీవరెడ్డి, మునిపంపుల మాజీ ఎంపీటీసీ పీ.ఏ.సీ.ఎస్ డైరెక్టర్ కన్నెగంటి వెంకటేశ్వరా చారి ,జేల్లా లక్ష్మీ ్మనారాయణ, రాపోలు విశ్వనాథం, బడుగు యాదగిరి, గుంటోజు కృష్ణమాచారి, అప్ప మురళి, పుట్ట బత్తుల వెంకటేష్, అందె నాగమల్లేశ్వరరావు, చలమల్ల మల్లేష్, చలమల్ల సత్యనారాయణ, చలమల్ల గణేష్ ,చలమల్ల నరేష్, తుమ్మోజు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటే ఎర్రజెండాతోనే సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి**

*మిర్యాలగూడ, నవంబర్ 9 ప్రభాతవార్త*

నేటి తరం ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని, సమాజం లో సకల మానవాళి ఎదుర్కొంటున్నటువంటి సమస్యలు పరిష్కారం కావాలంటే అది కమ్యూనిస్టు ప్రభుత్వాల ద్వారా సాధ్యమవుతుందని మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో సిపిఎం మాజీ మండల కమిటీ సభ్యులు బొంగరాల వెంకన్న ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన స్తూపావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న ఉట్లపల్లి గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలలో సిపిఎం పార్టీ నిర్మాణం కోసం ఎంతో కృషి చేశారన్నారు. గద్దెనెక్కడానికి ఎన్నికల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత వాటిని మరిచిపోయి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. వీటన్నిటిని ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూ సిపిఎం చేసే పోరాటాలలో భాగస్వాములై ప్రజా ఉద్యమాలకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవీనాయక్, చౌగాని సీతారాములు, నాగ్ హుస్సేన్, రామకృష్ణ, చౌగాని వెంకన్న,జిల్లా నగేష్, బ ఆశీర్వాదం, చిరుమల్ల బిక్షం, వస్కుల సూర్యం, గుండు నాగయ్య, వెంకన్న, హరి, విజయ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థి కుటుంబానికి 52 వేల ఆర్థిక సహాయం

*బీబీనగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:*



మండలంలోని కొండమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు తమ తోటి మిత్రుడు దివంగత కొత్తపల్లి రామారావు కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం రూ.52 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తమ తోటి మిత్రుడు మరణించడం బాధాకరమని అన్నారు.ఈ కార్యక్రమంలో కడెం సాయిప్రసాద్, కనకబోయిన చిరంజీవి, దూడల మధు,మంద శ్రీశైలం,భాషబోయిన కొండల్ కూతడి భాస్కర్, జనార్దన్ రెడ్డిపాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**డి సి ఓ ఎం పత్యా నాయక్.**

*మిర్యాలగూడ, నవంబర్ 9. ప్రభాతవార్త:*

రైతులకు మద్దతు ధరతో పాటు బోనస్ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణలో ఎలాంటి అలసత్వం లేకుండా విధులలో ఎలాంటి నిరక్ష ్యం ప్రదర్శించకుండా కొనుగోళ్ళను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా సహకార అధికారి ఎం.పత్యా నాయక్ అన్నారు. మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం వ్యవసాయ మార్కెట్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించకుండానే పొలము నుండే రైతు కల్లాల వద్దకు బస్తాలు ఇవ్వడం, నాణ్యతలేని ధాన్యాన్ని స్థానిక రైస్ మిల్లుకు తరలించేందుకు ట్రక్ షీట్ జారీ చేయడంపై కొన్ని స్థానిక దినపత్రికల్లో వచ్చిన కథనాలపై ఆదివారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ ధాన్యం కొనుగోలు వివరాలను సేకరించి ధాన్యం రాసులను పరిశీలించారు. పాక్స్ సీఈవో సైదులు ని విచారణ చేసి షో కాజ్ నోటీస్ జారీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహకార శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 300 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని మరో 75 కొనుగోలు కేంద్రాల్ని ప్రారంభించినట్లు తెలిపారు. 96,000 మెట్రిక్ టన్నుల లో ధాన్యాన్ని కొనుగోలు చేసి158 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు.

ఆయన వెంట ఇంచార్జ్ ఏ డి ఏ సైదా నాయక్, ఆలగడప పిఏసిఎస్ చైర్మన్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్ తదితరులున్నారు.



# సమాజ సేవలో భాగస్వాములు కావాలి

<u>నేరేడుచర్ల నవంబర్ 9 ప్రభాతవార్త</u>

సమాజ సేవలో కమ్మ కులస్తులు భాగస్వాములు కావాలని నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడి రవికుమార్ సూచించారు ఆయన ఆదివారం నేరడుచర్లలో కాకతీయ కమ్మవారి తృతీయ వన మహోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘటితంగా ఉంటూ కమ్మ కులం లోని పేదవారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు,అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే నినాదాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రపంచ దేశాల వరకు ఎక్కడికి వెళ్లినా మన ఉనికిని చాటుతూ మన కమ్మ కుల సత్తా చాటుతు ముందుకు సాగుతు మనం బాగుపడుతూ మన చుట్టూ ఉన్నవారిని బాగుపరుస్తూ సమాజంలోని అందరికోసం పాటుపడుతూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటు సంఘటితంగా ముందుకు





వెళ్లాలనిఅభిప్రాయపడ్డారు, ఉపయోగపడేలా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని వక్తలు హిత వు పలికారు.నేరేడుచర్ల పట్టణంలో 30 గుంటల స్థలాన్ని వల్లం చెట్ల కోటేశ్వరరావు దంపతులు కమ్మ కుల భవనం కోసం అందించగ భవన నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ మొట్టమొదటగా ఐదు లక్షల విరాళాన్ని ప్రకటించారుమొదట మహిళలు సంప్రదాయ సిద్ధంగా ఉసిరి చెట్టుకు పూజలు చేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి ఈ కార్యక్రమంలోముప్వ అరుణ్ కుమార్ అమితినేని అమర్ ,రావులపల్లి ప్రసాద్ వీరమాచనేని రామకృష్ణ సూరపనేని ప్రసాద్ ,చలసాని రాజీవ్ ,చావా సత్యప్రసాద్ వాసిరెడ్డి సతీష్యారవ సురేష్ నాగండ్ల శ్రీధర్ సుంకర క్రాంతి కుమార్ కమిటీ సభ్యులుసుంకర ప్రదీప్తి నిమ్మగడ్డ సుబ్బారావు, అన్నపూర్ణ చెరుకూరు తిరుపతమ్మ దివ్య,పోలవరపు చిట్టిబాబు చెరుకూరి రవి వల్లభనేని మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# మూసీ నదిలో గల్లంతైన బాలిక మృతదేహం లభ్యం

<u>నేరేడుచర్ల నవంబర్ 9 ప్రభాతవార్త</u>

నేరేడుచర్ల మండలం సోమప్ప దేవాలయం సమీపంలోని మూసీ నదిలో గల్లంతైన కొమర్రాజు సుస్మిత(13) మృతదేహం ఆదివారం లభించింది, సుస్మిత స్వయంగా వినాయక విగ్రహం తయారుచేసి ఇరువురు స్నేహితురాలతో కలిసి నిమజ్జనం చేయడానికి వెళ్లగా గల్లంతైన విషయం విధితమే, సుస్మిత మృతదేహం కోసం తల్లిదండ్రులు బోరున విలపించగా ఎస్ఐ రవీందర్ మనసు చెల్లించి ఎంత క్లిష్టమైన మృతదేహాన్ని వెలికి తీయాలని పట్టుబట్టి రెస్క్యూ టీముని పిలిపించి శనివారం మధ్యాహ్నం నుండి రాత్రి 8 గంటల వరకు, ఆదివారం తెల్లవారుజాము నుండి గాలింపు చేపట్టగ



ఉదయం 10 గంటలకు మృతదేహం లభించగా ఊపిరి పీల్చుకున్నారు, మృతదేహం మూసి నది అవతలి వైపు చేరుకోగా తీసుకొని రావడం కష్టతరంగా ఉన్నప్పటికీ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్న మృతదేహం తిరిగి నీటి ప్రభావంలో కొట్టుకొని వెళ్లే అవకాశం ఉంది దీంతో ఎస్ ఐ రెస్క్యూ టీం తో పాటు స్వయంగా ఈత కొట్టుకుంటూ వెళ్లి మృతదేహాన్ని వెలికి తీసి మూసినది ఇవతలి ఒడ్డుకు చేర్చి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు, సుస్మిత మృతదేహం గుర్తించినట్లు తెలుసుకున్న స్థానికులు భారీ సంఖ్యలో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించారు, చాకచక్యంగా గాలింపు చర్యలు చేపట్టి మృతదేహాన్ని శ్రమించి వెలికి తీసి కుటుంబ సభ్యులకు అప్పగించిన ఎస్ఐ రవీందర్ ను స్థానికులు అభినందించారు, సంఘటన స్థలాన్ని సిఐ చరమందరాజు పరిశీలించారు, మృతదేహాన్ని హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు

## శివాలయం కు ఇత్తడిశేష ఫణి బహుకర ణ

<u>హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 09, ప్రభాత వార్త:</u>



హుజూర్ నగర్ పట్టణం లో పార్వతి సమేత భీమ లింగేశ్వర ఆలయానికి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, భక్తులు వల్లా ల వీరభద్ర రావు రాధ దంపతు లు ఆదివారం ఇత్తడి శేషఫణి ని ఆలయ కార్యనిర్వాణాధికారి గుజ్జుల కొండారెడ్డి ద్వారా అంద జేశారు. ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయం లో గణపతి పూజ, పుణ్యాహ వచనం, కంకణ ధారణ కార్యక్ర మం నిర్వహించారు.అనంతరం నూతనంగా తయారు చేయించి న ఇత్తడి నాగపడిగ కు సంప్రోక్ష ణ చేసి స్వామి వారికి అలంకర ణ గావించారు. ఈ నాగ పడిగ ను ప్రత్యేకమైన దేవాలయ ఉత్స వాల్లో స్వామివారికి అలంకరిస్తా మని ఆలయ అర్చకులు తెలిపా రు. తదనంతరం దాతను స్వామివారి శేష వస్త్రంతో సన్మానిం చి, ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకు లు రెంటాల శ్రీనివాస శర్మ, రవి శర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్య శర్మ, పాల్గొ న్నారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

<u>నడిగూడెం, నవంబర్ 9, ప్రభాతవార్త:</u>

బకాయి పడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యార్థులు నష్టపోకుండా చూడాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ కోరారు. నాలుగు సంవ్స రాలుగా ఫీజు రియంబర్స్మెంట్ పెండింగులో ఉండడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పరీక్షలను కూడా నిర్వహించకుండా వాయిదా వేశారని అన్నారు. ప్రభుత్వము ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపినప్పటికీ నిధులు మాత్రం విడుదల చేయలేదన్నారు. నిధుల విడుదల చర్చలకే పరిమితమైతుంది అన్నారు.

## వికలాంగ యువకుడికి వీల్ చైర్ బహుకరణ

<u>హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త:</u>



వాసవి క్లబ్ !! వాసవి వనిత క్లబ్ లెజెండ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎ పట్టణంలో ని రైస్ మిల్ అసోసియేషన్ లో పని చేస్తున్న రసూల్ బి కుమారుడు ఎస్ కే జానీ కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదంలో గాయపడి శారీరక వికలాంగుడి గా మారగా రూ 5వేల విలువ గల వీల్ చైర్ ను దాత ఏలూరి రాంబాబు, ర త్నమాలల కుమారులు శ్రీరామ్, యశ్వంత్ పేరు మీదుగా అందిం చారు.ఈ కార్యక్రమం లో జెడ్ సి ఉప్పల రామ్ నరేష్, వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపా టి పాపా రావు ప్రధాన కార్యదర్శి వీరవెల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ రాణి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవలిక హరీష్, కోశాధికారి కొండాలీల, దాస నాగేశ్వరావు ఉప్పలంచు సతీష్, గుడిపాటి ప్రవీణ్, పెం డ్యాల నాని, వరగాని శ్రీనివాసరా వు, కామిశెట్టి శేఖర్ అత్తలూరి న రసింహారావు, చేపూరి అనంత రాములు, ఉప్పాల రామకృష్ణ త దితరులు పాల్గొన్నారు

## మందు తాగి కూలి ఆత్మహత్య.

<u>రాజాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :</u>

రేణికుంట గ్రామానికి చెందిన బర్ల పెంటయ్య జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆదివారం ఎస్సై అనిల్ కుమార్ విలేకరులకు మృతుడు బర్ల పెంటయ్య భార్య కవిత ఫిర్యాదు మేరకు వివరాలు చెప్పారు. రేనికుంట గ్రామానికి చెందిన బోళ్ల రాఘవరెడ్డి కోళ్ల ఫారం లో పనిచేస్తుండగా భార్య భర్తలు పెంటయ్య కవిత లు ఇద్దరూ ఈనెల ఆరవ తేదీన మద్యం సేవించి గొడవ పడగా కోళ్ల ఫారం వెనుక వైపు వెళ్లి తెలియని పురుగుల మందు పెంటయ్య తాగగా పెద్ద కుమారుడు పరశురాములు సాయంతో చికిత్స నిమిత్తం భువనగిరి ఆసుపత్రికి తరలించగా మరింత మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ 8వ, తేదీ సాయంత్రం బర్ల పెంటయ్య మృతిచెందగా ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.




## సీఐటీయు మహాసభను జయప్రదం చేయాలి

<u>నేరేడుచర్లనవంబర్ 9 ప్రభాతవార్త</u>



ఈనెల 11న నేరేడుచర్ల లో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాయ లయంలో నిర్వహించే సీఐటీయు మండల మహాసభను జయప్రదం చేయా లని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు నీలా రామ్మూర్తి కోరారు. పట్టణంలోని ఆటో కార్మికులతో కలిసి ఆదివారం మహాసభ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీఐటీయు నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అసంఘటిత కార్మికులకు ఎటువంటి భద్రతలేదని, వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, మధ్యాహ్న బోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికులకు, ఆటో కార్మికులకు అడ్డాలు చూపించాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం 10గంటలకు నిర్వహించే సమావేశానికి ముఖ్య అతిథులుగా సీఐటీయు మండల గౌరవ అధ్యక్షులు పారేపల్లి శేఖర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొదమగుండ్ల నగేష్, జిల్లా కమిటీ సభ్యులు సరికొండ శ్రీను లు హాజరవుతారని తెలిపారు.

## సాగర్ ఎడమ కాలవలో పడి లారీ డ్రైవర్ గల్లంతు

<u>గరిడేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త</u>



:గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామం సమీపంలో ఉన్న సాగర్ ఎడమ ప్రధాన కాలువ లో ప్రమాదవశాత్తు లారీ డ్రైవర్ గల్లంతయ్యాడు. గల్లంతైన లారీ డ్రైవర్ మంచిర్యాల జిల్లా రాజీవ్ నగర్ కు చెందిన ఈట శ్రీకాంత్(36) గా పోలీసులు గుర్తించారు. చెన్నై నుంచి కెమికల్ బ్యాగ్స్ లోడుతో మంచిర్యాలకు వెళుతుండగా ఆదివారం మధ్యాహ్నం గరిడేపల్లి మండలం మర్రికుంట సమీపంలోని సాగర్ ఎడమ ప్రధాన కాలువ వద్దకు చేరుకున్నారు. అక్కడ లారీని ఆపి డ్రైవర్, క్లీనర్ ఇతర లారీ డ్రైవర్లతో కలిసి వంట చేసుకుని భోజనం చేసి కాళ్లు చేతులు కడుక్కునేందుకు కాలువ ఒడ్డుకు చేరుకున్న క్రమంలో ఈట శ్రీకాంత్ అనే లారీ డ్రైవర్ కాలవలో పడి గల్లంతయ్యాడు. గరిడేపల్లి ఎస్ఐ చలి కంటి నరేష్ పర్యవేక్షణలో గల్లంతైన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

## ఈతకు వెళ్లి యువకుడి గల్లంతు

<u>హుజూర్నగర్ రూరల్, నవంబర్09,ప్రభాతవా</u>



హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామానికి చెందిన షైక్ ముజీబ్ తన స్నేహితులతో కలిసి ఆదివారం పులిచింతల ప్రాజెక్టు క్రింది బాగాన ఈతకు వెళ్ళాడు. స్నేహితులతో ఈత కొడుతుండగా నీటి ప్రవాహ వేగం వల్ల ముజీబ్ గల్లంతయ్యాడు. స్నేహితుల సమాచారంతో గుంటూరు ,కృష్ణ, సూర్యాపేట జిల్లాల రిస్క్యూ టీములు గాలింపు చర్యలు చేపట్టాయి.

## గేదెలను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

<u>మోటకొండూర్, నవంబర్ 09, ప్రభాతవార్త:</u>

మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రధాన రహదారిపై చర్చి ఆవరణలో తొర్రూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గేదెలను ఢీ కొట్టింది ఈ ఘటన లో గేదే చావు బ్రతుకుల మధ్య నడిరోడ్డు మీద కొట్టుమిట్టులాడుతు మృతి చెందింది. పాడి గేదే నిండు సుడి తో ఉండడంతో గేదే మరణం స్థానికులను గ్రామస్తులను కలచి వేసింది. గేదెల కాపరి ,యజమాని అడేపు సోములు అక్కడే సొమ్మసిల్లి పోవడంతో అతని ఆస్పత్రికి తరలించారు. ఘటన జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ బస్సు దూకి పరారయ్యాడు.బాధితుడికి న్యాయం చేయాలని కోరుతున్న గ్రామస్తులు, ప్రధాన రహదారిపై కాసేపు స్వల్ప ట్రాఫిక్ జాబ్. గేదెలను రోజువారీగా మేత అనంతరం ఇంటికి తరలిస్తుండగా ప్రమాదం జరిగింది అని స్థానికులు తెలిపారు .ఘటన స్థలానికి చేరుకున్న స్థానిక ఎస్సై అశోక్ ప్రమాదానికి గల వివరాలు తెలియాల్సింది

# జోనల్ క్రీడల్లో ఓవరాల్ ఛాంపియన్లుగా నిలిచిన ఘనాపూర్ జట్లు





**రాజాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :**
గురుకుల స్థాయి జోనల్ క్రీడల్లో మూడు విభాగాల్లో ఓవరాల్ ఛాంపియన్లు ఘనాపూర్ జట్లు నిలిచి అందరినీ ఆకట్టుకొని అభినందనలు పొందారు. రాజాపేట మండల కేంద్రంలోని సాంఘీక సం క్షేమ గురుకుల పాఠశాలలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న 11వ జోనల్ స్థాయి క్రీడాపోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా (బాలుర) విద్యార్థులకు తొమ్మిది విభాగాల్లో కబడ్డీ, వాలీబాల్, ఫుట్ బాల్, హ్యాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికైట్, ఖోఖో, క్యారమ్స్, చెస్, అథ్లెట్ క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీలను క్రీడల సమన్వయకర్త శ్రీనివాస్, పీడీలు వెంకటేశ్వర్లు, పిడి. కిషన్, పీఈటీ శృతి తదితరులు క్రీడలను పర్యవేక్షి ంచారు. గెలుపొందిన జట్లకు స్థానిక ఎస్సై అనిల్ కుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చి విజేతలకు బహుమతులు బహుకరించారు క్రీడలు విద్యార్థులకు శారీరక, మానసిక అభివృద్ధిని కలిగిస్తాయని మరియు క్రమశిక్షణ అలవాటు పరుస్తాయని అదేవిధంగా జీవితంలో ఓటములు గెలుపు సహజం అనే విషయాన్ని విద్యార్థి తెలుసుకుంటాడు. విజేతలకు అభినందనలు తెలియజేశారు. వారితో పాటు డీసీఓ సుధాకర్, పీడీలు, పీఈటీ లు, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు అందజేశారు. అథ్లెటిక్స్ లో అండర్ 14 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో పి. వెంక టస్వామి (ఘన్పూర్), ద్వితీయ స్థానంలో గణేష్ (అనుముల), తృతీయ స్థానంలో ప్రణీత్ (ఘన్పూర్)అండర్ 17 విభాగం 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో ప్రణయ్ (భువనగిరి), ద్వితీయ స్థానంలో హర్షవ ర్ధన్ (తిప్పర్తి), తృతీయ స్థానంలో మహేష్ (రాజాపేట) నిలిచారు. అండర్ 19 విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో ఎం. స్వామి (తిప్పర్తి), ద్వితీయ స్థానంలో సీహెచ్ పవన్ (ఘన్పూర్), తృతీయ స్థానంలో రామ్ చర ణ్ (అనుముల) నిలిచారు. షార్ట్ పుట్ అండర్ 19 విభాగంలో ప్రథమ స్థానంలో అరవింద్ (అనుముల), ద్వితీయ స్థానంలో వెంకన్న (జనగాం), తృతీయ స్థానంలో ఎల్ చరణ్ (ఘన్పూర్) నిలిచారు. లాంగ్ జంప్ అండర్ 14 విభాగంలో ప్రథమ స్థానంలో ఎం చైతన్య (చందూరు ద్వితీయ స్థానంలో కే గణేష్ (అనుముల), తృతీయ స్థానం లో డీ చిరంజీవి (అనుముల) నిలిచారు. ఫుట్ బాల్ అండర్ 19 విభాగం ఫైనల్లో రాజాపేట జట్టుపై జనగామ జట్టు ఘన విజయం సాధించింది. అండర్ 14, అండర్ 17, అండర్ 19లో ఓవరాల్ ఛాంపియన్లుగా స్టేషన్ ఘనాపూర్ నిలిచారు.

## ఆలేరు ఫ్లైఓవర్‌పై దారుణం, కారు ఢీకొని యువకుడు మృతి

**ఆలేరు, నవంబర్ 9, ప్రభాతవా**



ఆ్తలేరు రఘునాథపురం ఫ్లైఓవర్‌పై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రఘునాథపురం నుండి ఆలేరువైపు అతి వేగంగా వస్తున్న కారు నంబర్ గివి 30 దిగీ 9604 ఎదురుగా వస్తున్న బైక్ గిళీ 30 ది 4629 ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఎర్ర ఉదయ్ (22) అక్కడికక్కడే మృతి చెందాడు. ఢీకొట్టిన వేగానికి ఫ్లైఓవర్‌పై నుంచి కింద మున్సిపాలిటీ ఆఫీస్ రోడ్డుపై పడిపోయినట్లు పోలీసులు తెలిపారు .వివరాల ప్రకారం, మృతుడు ఆలేరు ఎస్సీ కాలనీకి చెందిన ఎర్ర కిష్టయ్య, మాతమ్మల రెండో కుమారుడు. ఉదయ్ తల్లి ఆలేరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. ప్రతిరోజు మాదిరిగానే శనివారం ఉదయం ఐదు గంటల సమయంలో తల్లిని ఆఫీస్ వద్ద దింపి తిరిగి ఇంటికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. కారును నడిపిన వ్యక్తి తమిళనాడుకు చెందిన హరి రామకృష్ణ (40)గా పోలీసులు గుర్తించారు. ఆయన తన బంధువు ఎలగందుల సుభాష్ రఘునాథపురం గ్రామం ఇంటికి వెళ్లి తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం .ప్రమాద స్థలానికి చేరుకున్న ఆలేరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## పడిపూజలో ఆర్టిఐ కమిషనర్



**రాజాపేట నవంబర్ 9 ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర, ఆర్టిఐ కమిషనర్ శ్రీ బోర్ రెడ్డి అయోధ్య రెడ్డి నివాసం యాదాద్రి భువనగిరి జిల్లా , తుర్కపల్లి మండలం కేంద్రంలో, మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఎం ఈ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, ఇంజ మహేష్ మాదిగ, పాల్గొని తీర్థ ప్రసాదాల స్వీకరించారు. ఈ కార్యక్రమంలో,జోగులాంబ పీఠాధిపతి.. శ్రీ భవానంద్ స్వామీజీ, శ్రీను గురుస్వామి, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**తుర్క పల్లి, నవంబర్ 9 ప్రభాతవా**
త్తుర్కపల్లిలో రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి స్వగృహంలో ఆదివారం బ్రహ్మశ్రీ డాక్టర్ పి ఎం మనోజ్ తాంత్రిక ఆధ్వర్యంలో పెండెం శ్రీనివాస్ గురు స్వామి, రామారావు గురు స్వాముల పర్యవేక్షణలో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజను అంగరంగ వైభవంగా నిర్వహిం చారు. ఉదయం గణపతి హోమం, సమస్త దేవతా ప్రార్థన ,గణపతి పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, కర్పూర హారతి, శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, నైవేద్యము, కర్పూర హారతి, శ్రీ అయ్యప్ప స్వామిపూజ, శ్రీ అయ్యప్ప స్వామి అథాంగ పూజ, అష్టోత్తర శతనామావళి, దూపము, దీపము, నైవేద్యము, హారతి, శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోష, అయ్యప్ప స్వామికి 18 రకాల కలశాలతో అభిషేకము, 18 రకాల పాలు, పెరుగు, నెయ్యి తో అభిషేకాలు. అనంతరం పుష్పాభిషేకం, స్వామివారికి



నైవేద్యాన్ని సమర్పించి పడి పూజను నిర్వహించి పడిని వెలిగించారు. తుర్కపల్లి ప్రాంతమంతా శ్రీ అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. అనంతరం మంత్రపుష్పం, ఆత్మ ప్రదక్షణ, భూతనాధ సోత్ర రత్నావళి, మంగళ హారతి, క్షమాపణ మంత్రాన్ని తో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి అందెశ్రీ, గురుస్వాములు పత్తిపాటి హనుమంతరావు, పత్తిపాటి ఆనంద్, రాయగిరి శ్రీనివాస్, రాచర్ల నాగరాజు, చాడ కరుణాకర్ రెడ్డి , దొమ్మాట భాస్కర్, పూడూరు శేఖర్, గురునాథ్, కనకరాజు, బో రెడ్డి లక్ష్మీ ్మనరసింహారెడ్డి ,ధార నవీన్, రాజేష్, మున్సిపల్ రాజు, నరసింహ, బొల్లారం రవి, రాజు, రాజేష్, బాలు, సంతోష్, మంజు నాయక్, వివిధ మండలాల, గ్రామాల నుంచి వచ్చిన అయ్యప్ప స్వాములు, గ్రామస్తులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## యాదగిరి గుట్ట వార్త

## శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక పారాయణం.

**రాజాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :**
జై శ్రీమన్నారాయణ భక్తబృందం చే సామూహిక పారాయణ కార్యక్రమాన్ని శనివారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం, హరే రామ హరే కృష్ణ ఏకనామ జపం చేసారు. ఈ పారాయణం లో రాపాక భాగ్యలక్ష్మి ్మ,బిర్రు భాగ్య లక్షి ్మ, బోగ లత చామకూర అరుణ, పప్పుల అనిత, పెంట రజిత సభ్యులు పాల్గొన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందాన్ని పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## శ్రీమన్నారాయణ భక్త బృందం సామూహిక పారాయణం.



**రాజాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త**
: జై శ్రీమన్నారాయణ భక్తబృందం చే సామూహిక పారాయణ కార్యక్రమాన్ని శనివారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించారు. విష్ణు సహస్రనామ పారాయణం, లలిత సహస్రనామ పారాయణం, గోవింద నామాలు, హనుమాన్ చాలీసా పారాయణం, హరే రామ హరే కృష్ణ ఏకనామ జపం చేసారు. ఈ పారాయణం లో రాపాక భాగ్యలక్ష్మి ్మ,బిర్రు భాగ్య లక్షి ్మ, బోగ లత చామకూర అరుణ, పప్పుల అనిత, పెంట రజిత సభ్యులు పాల్గొన్నారు. శ్రీ శ్రీమన్నారాయణ భక్త బృందాన్ని పలువురు ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాద వితరణ చేశారు.

## శిరీష కుటుంబానికి సాయం



**రాజాపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :**
రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జంగం శిరిష కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ (ఏసు) 50 కిలోల బియ్యం ఆర్థిక సహాయం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కోలాహలంగా ఆర్యవైశ్యుల కార్తీక వన సమారాధన

**కామేపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త:**
కామేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీకమాస వన సమారాధన ఆదివారం కోలాహలంగా సాగింది. పాత లింగాల బస్టాండ్ సమీపంలో గల మామిడి తోటలో ఏర్పాటు చేసిన వన సమారాధనకు మండలానికి చెందిన ఆర్యవైశ్యుల తో పాటు ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు కూడా పాల్గొన్నారు. ఉద యాన్నే ప్రారంభమైన ఈ సమారాధనలో తొలుత వాసవి కన్యకా పరమేశ్వరి పూజ లు అనంతరం సామూహిక సత్యనారా యణ స్వామి వ్రతాలు, హనుమాన్ చాలీ సా పారాయణం జరిగింది. సామూహిక సహపంక్తి భోజనాలు చేశారు.

## నవీన్ యాదవ్ గెలుపు కోసం చివరి రోజు

## జాజిరెడ్డిగూడెం కాంగ్రెస్ శ్రేణుల విస్తృత ప్రచారం

***జాజిరెడ్డిగూడెం నవంబర్ 09 (ప్రభాత వార్త)***

:జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారి గెలుపు కోసం చివరి రోజు విస్తృత స్థాయిలో ప్రచారం జోరుగా సాగింది.గౌరవ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేలు గారి ఆదేశాల మేరకు, తుంగతుర్తి నియోజకవర్గంలోని జాజిరెడ్డిగూడెం మండల కాంగ్రెస్ శ్రేణులు బోరబండ, రాజ్‌నగర్ పరిసర ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. "రాబోయే నవంబర్ 11న జరిగే ఉపఎన్నికల్లో 'చేతి గుర్తుకు' ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలి" అని ప్రజలను కోరారు.ఈ



కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మందుల భాను కిరణ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ సభ్యులు భైరబోయి సైదులు, తిమ్మాపురం మాజీ సర్పంచ్ భైరబోయి మహారాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు కూడా కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తి మద్దతు తెలుపుతూ పార్టీ తరఫున ఉత్సాహంగా ప్రచారం కొనసాగించారు.

## ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

పేర్ల మల్లమ్మ పిఓడబ్ల్యు జిల్లా నాయకులు

***తిరుమలగిరి నవంబర్ 9 ప్రభాతవార్త***



ఈనెల 16వ తేదీన కోదాడ పట్టణంలో జరిగే ప్రగతి మహిళా సంఘం (పిఓడబ్ల్యు) జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకులు పేర్ల మల్లమ్మ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు తిరుమలగిరి మండల కేంద్రంలో శిక్షణా తరగతులకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా పిఓడబ్ల్యు జిల్లా నాయకులు పేర్ల మల్లమ్మ మాట్లాడుతూ కేంద్రంలో,రాష్ట్రంలో ఉన్న ఫాసిస్ట్ మతోన్మాద మనువాద పాలకులు అవలంబిస్తున్న మహిళ వ్యతిరేక విధానాల వలన మహిళలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు.ప్రతి రోజూ ఎక్కడో అక్కడ మహిళలపై అత్యాచారాలు హత్యలు సంబంధించిన వార్తలు నిత్య కృత్యమైనాయని ఆవేదన చెందారు.మణిపూర్లో మహిళలను నగ్నంగా ఊరేగించి చంపిన నోరు మెదపని ప్రధాని బేటి బచావో బేటి పడావో అంటూ ఆకర్షణీయమైన నినాదాలు ఇవ్వడంలో ఆరితేరినాడని ఆమె వ్యంగంగా అన్నారు. నిత్యవసరాల ధరలు విపరీతంగా పెంచి,గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటే విధంగా చేసిన ప్రధాని, తాను మహిళల పక్షపాతిని అని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. మహిళలను రాజకీయంగా అనగదొక్కాలని చూస్తున్న పాలకవర్గాలు, మహిళల పక్షపాతం అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.అందుకే మహిళలను రాజకీయ చైతన్యం చేస్తూ,మహిళా సమస్యల పట్ల స్పందించి పోరాటాలు నిర్వహించే చైతన్యం తీసుకురావడం కోసం, రాజకీయాలలో మహిళల పాత్ర, మానవ వికాసంలో మహిళల పాత్ర, శ్రామిక మహిళల విముక్తి కోసం అవలంబించాల్సిన విధానాలపై అవగాహన కల్పించడం కోసం ఈ నెల 16వ తేదీన కోదాడ పట్టణంలో జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని అందులో మహిళలందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. ఈ కార్యక్రమంలో నాయకులు జానీ బేగం, చాగంటి నర్సమ్మ,దాసరి లక్షి ్మ,ఆలకుంట్ల శోభ, తోట మంగ, తాళ్ల సోమలక్షి ్మ, మేడబోయిన లక్ష ్మమ్మ , రూపాని విజయ,బోదాసు పద్మ ,వేముల రాములమ్మ ,బోదాస్ కవిత, ఓర్సు రామలీల తదితరులు పాల్గొన్నారు.

## సుధా బ్యాంక్ ఎన్నికలు ఏకగ్రీవం

***సూర్యాపేట టౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త:***



సుదాబ్యాంక్ నూతన కమిటీ నీ సూర్యాపేట హెడ్ ఆఫీస్ భవనం లో నిర్వహించిన సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారి మురళీ రమణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ గత పది రోజులుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. బ్యాంక్ చైర్మన్ గా మీలా మహదేవ్ ,వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్ర శేఖర్ ,ఎన్నికైనారు. గత పాలకవర్గంలో ఉన్న డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మీలాసందీప్. అడ్వకేట్ ఏపూరి శ్రవణ్ కుమార్, బాణావత్ సుజాత, తిరిగి ఎన్నిక కాగా ,కొత్తగా అప్పం శ్రీనివాస్ , డాక్టర్ మిన్నా విజయలక్షి ్మ, పటేల్ నరసింహారెడ్డి,తోట శ్యాంప్రసాద్ ,అనంతుల శారద, ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. గత ఏడుసార్లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సహకార బ్యాంకుల చరిత్రలో ఒక రికార్డుగా ఎన్నికల అధికారి చెప్పుకొచ్చారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క పనితీరు బ్యాంకు అందిస్తున్న ఉత్తమ సేవల ఫలితంగా సుధాబ్యాంక్ పట్లవాటాదారులలోను ఖాతాదారులలోనూ అచంచలమైన విశ్వాసం ఉందని, ఈ ఎన్నిక ద్వారా తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. వాటాదారులందరూ ఈ ఎన్నికల ద్వారా మాపై ఉంచిన విశ్వాసాన్ని మరిన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.

## ప్రయోగాల ద్వారానే విద్యార్థులకు సులువైన బోధన

***సూర్యాపేటటౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త:***



ప్రయోగాల ద్వారానే విద్యార్థులకు సులువైన బోధన అందుతుందని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారం పవిత్ర అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర పాఠశాలలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారం పవిత్ర ఆధ్వర్యంలో సైన్స్ అకాడమీ బృందం సభ్యులు స్రవంతి, అమీర్, స్రవంతి, షాదాబ్‌లు జీవశాస్త్ర ఉపాధ్యాయులకు 7వ తరగతినుంచి 10వ తరగతి వరకు గల కొన్ని రకాల ప్రయోగాలు, కృత్యాలు చేయించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమానికి 40 మంది జీవశాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారని, రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు అవయవాల గురించి ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి, తెలంగాణ బయాలజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు ఎల్.దేవరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాలల చిత్ర కళా ప్రదర్శనను ప్రారంభించిన ప్రముఖ ఇంజనీర్ సూర్య

***యాదవ్‌నవంబర్ 9, ప్రభాతవార్త,***

హన్మకొండ టౌన్ :కాకతీయ కళాపీఠం వరంగల్ ఆధ్వర్యంలో బాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క కుమారుడు ప్రముఖ ఇంజనీర్ సూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎగ్జిబిషన్ను తిలకించారు.

# సూర్యాపేట వార్త

## నిరుపేదల భరోసాగా సిఎం సహాయనిధి

***తిరుమలగిరి నవంబర్ 9 ప్రభాతవార్త***



ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తిరుమలగిరి మండలం తాటిపాముల గ్రామానికి చెందిన వంగూరి లింగయ్య యాదవ్ కు ముఖ్యమంత్రి సహాయనిధి 60,000. రూపాయల చెక్కుని కోల రమేష్ గౌడ్ చేతుల మీదగా అందజేసారు. ఈ సందర్భంగా కోల రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాటిపాముల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఏ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు. ఆయన వెంట తాటిపాముల కాంగ్రెస్పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ యాదవ్ చింటూ,రాముల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

***నూతనకల్.. నవంబర్ 09 ప్రభాతవార్త***



..అయ్యప్ప స్వామి మాలాదరణ స్వాములకు తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి తన నివాసంలో ఆదివారం అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,సాక్షాత్తు ఆ హరిహర సుతుడు అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు అన్న ప్రసాద వితరణ చేయడం ఆ భగవంతుడికి సేవ చేసినంత తృప్తినిచ్చిందన్నారు.ధైనందిన జీవితంలో ప్రతి మనిషికి ఆధ్యాత్మికతతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి,గురు స్వాములు తీగల శ్రీనివాస్ రెడ్డి,పగిళ్ల వెంకటరెడ్డి,కళ్లెం శంభారెడ్డి, ముత్యం శ్రీను,ప్రసాద్,బొడ్డుపల్లి అంజయ్య,సంపత్,తుమ్మ నరేష్, నాగం సుధీర్ రెడ్డి తదితర స్వాములు ఉన్నారు.

## గ్రామపంచాయతీ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

***మోతె, నవంబర్ 9 ప్రభాత వార్త.***



.మోతె మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కమిటీలో నవీల నాగరాజు మండల అధ ్యక్షుడిగా, వట్టికూటి అవిలయ్య, స్కైలాబ్ ఉపాధ్యక్షులుగా, గజ్జి లింగయ్య ప్రధాన కార్యదర్శిగా, జలగం తిరపయ్య, ఆవుల వీరయ్య సలహాదారులుగా ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు. యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తామని కొత్త కమిటీ సభ్యులు తెలిపారు.

# నాణ్యమైన విద్య వైద్యం ఉపాధి అందించడమే ఈ ఎల్ వి భాస్కర ఫౌండేషన్ లక్ష్యం

ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్

సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 9 (ప్రభాతవార్త/గ్రామీణ




ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ పనిచేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదెండ్ల భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జైహింద్ ఫంక్షన్ హాల్ లో ఎల్ వి ఫౌండేషన్ ఆత్మీయుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ భగత్ సింగ్ గాంధీజీ తదితర మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రాచీన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జైహింద్ ఫంక్షన్ హాల్లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆలోచించకుండా తమ కాళ్లపై తామే నిలబడి అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎల్వి భాస్కర్ ఫౌండేషన్ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్య వైద్యం ఉపాధి ఉపాధి అవకాశాల కోసం ఫౌండేషన్ ఈ ప్రాంత యువతకు దోహదపడుతుందని ఎవరైనా సమస్య ఉంటే ఫౌండేషన్ నిర్వాహకులకు తెలియజేయాలని తక్షణమే ఫౌండేషన్ ద్వారా సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత యువత గంజాయికి బానిసలుగా మారి చెడు అలవాట్లను పాల్పడుతున్నారని గంజాయి ప్రేరేపించవద్దని ఎవరైనా గంజాయి తీసుకున్నట్లు సమాచారం అందిస్తే వారికి పదివేల రూపాయలు పారితోషికాన్ని అందిస్తామని తెలిపారు. అదేవిధంగా యువతకు ఎదుగుదలకు ఎలాంటి చిన్న చిన్న కుటీర పరిశ్రమల కోసం బ్యాంకు నుండి లోను సదుపాయాలు కావాలంటే తమ నిర్వాహకులను సంప్రదించాలని బ్యాంకు గారెంటీ కింద ఇచ్చే 20 నుండి 25!! నిధులను తామే సమకూరుస్తామని వారు తెలిపారు యువత అభివృద్ధి ధ్యేయంగా ఫౌండేషన్ పనిచేస్తున్నట్లు తెలిపారు. మునుగోడు నియోజకవర్గం లో రైతులు ఐకెపి కేంద్రాల వద్ద ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం కోసం కల్లాల నిర్మాణానికి తాము ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్య వైద్యం కోసం ప్రతి మండలానికి 10 మంది చొప్పున ప్రతినెల తమ నిర్వాహకుల ద్వారా నిధులను సమకూర్చినట్లు తెలిపారు. గో సంరక్షణ కోసం గట్టుప్పల్ మండలంలో తనకున్న 11 ఎకరాలలో గోశాలను ఏర్పాటు చేసి



గోసంరక్షణకు సంరక్షణను చేయనున్నట్లు వారు తెలిపారు త్వరలో నాంపల్లి మర్రిగూడ మండలంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో నారాయణపూర్, చౌటుప్పల్, మర్రిగూడ, నాంపల్లి, మునుగోడు, గట్టుప్పల్, మండలాల ఎల్వి ఫౌండేషన్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సిఐటియు జిల్లా నూతన అధ్యక్షులుగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి కార్యదర్శిగా కల్లూరి మల్లేశం

రామన్నపేట, నవంబర్ 9 (ప్రభాతవార్త






రామన్నపేట లో నిర్వహించిన నాలుగో సిఐటియు మహాసభలో ఆదివారం జిల్లా నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశం, జిల్లా కోశాధికారిగా యండి పాషా లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..శనివారం రామన్నపేటలో జరిగిన సిఐటియు జిల్లా 4 వ మహాసభలో 300 మంది ప్రతినిధులు హాజరయ్యారని, ఈ మహాసభలో భవిష్యత్తు కార్యక్రమాలపై చర్చించి పలు తీర్మానాలు తెలియజేశారు. నూతన జిల్లా కమిటీని 44 మందితో,జిల్లా ఆఫీస్ బేరర్స్ నీ 14 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి పాండు, దోనూరి నర్సిరెడ్డి, మాయ కృష్ణ, సుబ్బూరు సత్యనారాయణ,నకిరేకంటి రాము ,జిల్లా సహాయ కార్యదర్శులుగా గొరిగె సోములు ,తుర్కపల్లి సురేందర్, సిలువేరు రామకుమారి ,పొట్ట యాదమ్మ, చెక్క రమేష్, ఫైళ్ల గణపతి రెడ్డి లతో పాటు 44 మంది కమిటీ సభ్యులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు.ఈ మహాసభలో చేసిన పలు తీర్మానాలు కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు,అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు,జిల్లాలో డీసీఎల్, ఫ్యాక్టరీ ఇన్స్పెక్టర్, పిఎఫ్ ఆఫీస్ లను మంజూరు చేయడం, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ పరిశ్రమలకు వేతన సవరణలు,నూతన మోటార్ వాహన చట్టం 2019 నీ రద్దు చేయాలని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దని, స్కీమ్ వర్కర్స్ కనీస వేతనం అమలు చేయాలని,కోరుతూ 15 తీర్మానాలను చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని నూతన అధ్యక్ష,కార్యదర్శులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి,కల్లూరి మల్లేశం తెలిపారు.

# ఘనంగా దర్గా హజ్రత్ లాల్ షా వలి బాబా ఉర్సు ఉత్సవాలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవా

భువనగిరి పట్టణంలోని సమద్ చౌరస్తా వద్ద గల ప్రముఖ దర్గా హజ్రత్ లాల్ షా వలి బాబా రహెమతుల్లాహ్ అలై వార్షిక ఉర్సు ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఉత్సవాల సందర్భంగా దర్గా ముతవల్లి ఇంతియాజ్, నాయబ్ ముతవల్లి ఎం.డి. ఇష్తియాక్ అధ్యక్షతన ఇస్లాపూర్ మసీదు నుంచిగంధం ఊరేగింపు ప్రారంభమైంది. ఊరేగింపు ఆజాద్ రోడ్, సమద్ చౌరస్తా మీదుగా దర్గా వద్దకు చేరుకుంది.గంధం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్, సబ్ ఇన్స్పెక్టర్ లక్ష్మీ నారాయణలు హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ రమేష్ మాట్లాడుతూ,కుల మతాలకు అతీతంగా ఈ ధార్మిక వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నా రు.ఈ విధమైన కార్యక్రమాలు శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.గంధం అనంతరం పూల చాదర్ సమర్పించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఉత్సవాల విజయవంతం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, డీసీపీ, ఏసీపీ, సర్కిల్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులకు ముతవల్లీలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్ మెమన్, సయ్యద్ రఫీక్ (హైకోర్టు అడ్వకేట్), యూసుఫ్, కామాన్ హుస్సేన్, రేయ్యాన్, ఫాజిల్ జలీల్, ఖాజా, తాహేర్ గోరీ, అజీజ్, రాషెద్, ముజ్జు, వసీమ్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.



# చౌటుప్పల్




# ప్రమాదంలో వలస కార్మికుడు మృతి

చౌటుప్పల్, నవంబర్ 9 (ప్రభాతవార్త

ఛత్తీస్గడ్ రాష్ట్రం నుంచి బతుకుదెరువు కోసం చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి వలస వచ్చిన కార్మికుడు ఆకాష్ కుమార్ (22) ఐరన్ హ్యాండ్ కటింగ్ మిషన్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మరణించాడు. పోలీసుల కథనం ప్రకారం ఆకాష్ కుమార్ తన భార్య వర్షాకర్మ తో కలిసి నేలపట్ల గ్రామంలో నివసిస్తూ గంజి మహేష్ వద్ద.చేనేత వృత్తికి సంబంధించిన దారం కండెలు పట్టే పనులు చేస్తున్నారు. యజమాని మహేష్ గత వారం రోజుల నుండి దారం కండెలు పట్టే పనులు కాకుండా చౌటుప్పల్ పట్టణంలోని మార్కొండయ్య కాలనీలో ఆడవాళ్ళతో మట్టి పని, మగవాళ్ళతో సామాన్లు మోపించడం, ఐరన్ హ్యాండ్ కట్టర్ మెషిన్ తో సిమెంటు భీం లోని ఐరన్ కట్ చేయిస్తున్నాడు. అలానే ఈరోజు ఉదయం 7 గంటలకు అశోక్ కుమార్ తో పాటు రాంప్రసాద్ జోగి, ప్రియా జ్యోతి, ఇంకొంతమంది కంపెనీకి పని నిమిత్తం వెళ్ళగా ఈరోజు కూడా వాళ్ళ యజమాని రోజు చేసే దారం ఖండెలు కట్టే పని కాకుండా మట్టి పని చేయమని చెప్పినాడు, అశోక్ కుమార్ కు ఐరన్ హ్యాండ్ కట్టింగ్ మిషన్ ఇచ్చి ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా సిమెంట్ భీమ్ లో ఉన్న ఐరన్ కట్ చేయమని చెప్పగా అతను అట్టి మిషన్తో పనిచేయడం రాదు అని చెప్పిన వినకుండా బలవంతంగా నువ్వు అదే పని చేయాలని చెప్పడంతో చేసేదేమీ లేక తప్పని పరిస్థితిలో ఐరన్ హ్యాండ్ కట్టర్ తో బీమ్ లో ఉన్న ఐరన్ ను కట్ చేస్తుండగా ఉదయం 9 గంటల ప్రాంతంలో ఐరన్ హ్యాండ్ కట్టర్ ప్రమాదవశాత్తు అదుపుతప్పి అశోక్ కుమార్ ఎడమ తొడకు తగిలి బలమైన కొత్త గాయం కాగా వెంటనే అంబులెన్స్ 108 ద్వారా చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ఉదయం 10 15 గంటలకు డ్యూటీ డాక్టర్ పరీక్షి ంచి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. మేము దారం ఖండాలు చుట్టే పనికి వెళ్ళగా ఆ పని చేపించకుండా మాకు రాదు అని చెప్పిన వినకుండా తన భర్తను ఐరన్ కటింగ్ మిషన్ లో పనిచేయమని ఆదేశించి నిర్ల క్ష్యంగా వ్యవహరించిన గంజి మహేష్ పై చర్యలు తీసుకోవాలని మృతుని భార్య వర్షాకర్మ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుగా ఇన్స్పెక్టర్ మన్మథకుమార్ తెలిపారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న నల్లబెల్లం, పటిక స్వాధీనం

యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త)

:అక్రమ నాటుసారాయి తయారీలో వినియోగించే నల్లబెల్లం, పటిక రవాణాపై ఎక్సైజ్ అధికారులు మరోసారి దాడులు నిర్వహించి పెద్ద మొత్తంలో పట్టుబడ్డారు. చిత్తూరు నుంచిమహబూబాబాద్ వైపుకు అక్రమంగా రవాణా చేస్తున్న ట్రక్ను భువనగిరి ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ నల్లగొండ టీం శనివారం రాత్రి పట్టణ పరిధిలో అదుపులోకి తీసుకుంది.ముందస్తు సమాచారంతో, భువనగిరి పట్టణంలోని ఎల్లమ్మ దేవాలయం సమీపంలో వాహన తనిఖీలు చేపట్టిన ఎక్సైజ్ సిబ్బంది, అనుమానాస్పదంగా ఉన్న మహీంద్రా బోలోరా వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. దానిలో మొత్తం 32 బస్తాల నల్లబెల్లం (ప్రతి బస్తాలో 50 కేజీలు, మొత్తం 1600 కేజీలు) , ఒక బస్తాలో 50 కేజీల పటిక (అలం) లభించాయి.ఈ పదార్థాలు సాధారణంగా నాటుసారాయి తయారీలో వినియోగించే ముఖ్య పదార్థాలు కావడంతో వాహనాన్ని స్వాధీనం చేసుకొని డ్రైవర్, కూలీని అదుపులోకి తీసుకున్నారు. . బానోత్ సాయి కిరణ్ ,మొహమ్మద్ బషీర్ లతోపాటు ఈ రవాణాకు సంబంధమున్న మూడో వ్యక్తి భూక్య అకిల్ (నెల్లికుదురు) పై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు.అక్రమ రవాణా వ్యవహారంపై భువనగిరి ప్రోహిబిషన్ !! ఎక్సైజ్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.భువనగిరి ప్రోహిబిషన్ !! ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె. రవిచంద్ర రెడ్డి మాట్లాడుతూ ఎవరు నల్లబెల్లం, నాటుసారాయి, గంజాయి, డ్రగ్స్ లేదా ఇతర మత్తు పదార్థాలను అక్రమంగా విక్రయించినా, నిల్వ ఉంచినా లేదా సేవించినా చట్టం ముందు తప్పించుకోలేరని, ఇలాంటి వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా ఈ విషయంలో అప్రమత్తంగా ఉండి, ఇటువంటి అక్రమ కార్యకలాపాలు

# కా..చంద్రపుల్లరెడ్డి త్యాగం చిరస్మరణీయం

భారత విప్లవం కై ప్రతిఘటన పోరాట పంథ యే సరియైన మార్గం.
మోడీ బ్రాహ్మణీయ హిందుత్వ పార్లమెంటరీ ఫాసిజంను ప్రతిఘటిద్దాం.

*నవంబర్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*





భారత విప్లవద్యమంలో అమరులైన అమరవీరులందరిని స్మరిస్తూ నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా, అదేవిధంగా ఈరోజు భారత విప్లవోద్యమ అగ్రగణ్యుడు, సిపిఐ (ఎంఎల్) ప్రధాన కార్యదర్శి అమరుడు కా..చంద్ర పుల్లారెడ్డి 41 వర్ధంతి సందర్భం గా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్వర్యంలో హరిత, కాకతీయ గ్రాడ్ హోటల్ లో కా..చంద్ర పుల్లారెడ్డి 41వ వర్ధంతి సభ ని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు కె విశ్వనాథ్ అధ్యక్షతన నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటి సభ్యుడు కా..బి భాస్కర్ కా..చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూల వేసి విప్లవ జోహర్లు అర్పించారు. అనంతరం కా..చంద్ర పుల్లారెడ్డి మరియు భారత విప్లవ ఉద్యమంలో అమరులైన అమరవీరులందరికి విప్లవ జోహార్లు అర్పిస్తూ సభా ప్రాంగణంలో మన దేశాలు మోనం పాటించడం జరిగింది. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు బి భాస్కర్ మాట్లాడుతూ కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి విద్యార్థి దశలోని బ్రిటీష్ వ్యతిరేక పోరాటంతో ఉద్యమాల బాట పట్టడం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన శాసనసభ్యుడిగా కూడా పని చేశాడా కా..చంద్ర పుల్లారెడ్డి చరిత్ర పోరాటాల చరిత్ర. అణ్యావర్గ దోరణలకు పార్లమెంటరి పంథకు, అవకాశవాద, మితవాద, అతివాద, రాజకీయాలకు వ్యతిరేకంగా రాజిలేకుండా పోరాటం చేసి ఓడించాడు. సిపిఐసిపియం రివిజనిస్టు, నయా రివిజనిస్టు విదానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసి సరైన పంథాను మార్క్సిస్టు దృక్పథంతో నిర్మించి విప్లవ ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయాడు. తెలంగాణ రైతాంగ పోరాటాన్ని నాశనం చేసి నీరుగార్చి నెహ్రూ కాంగ్రెస్ ప్రభుత్వానికి తలొగ్గిన సి.పి.ఐ. సి.పి.యం. రివిజనిస్టు, నయా రివిజనిస్టు నాయకత్వన్ని ఎండగట్టి వారి మితవాద రాజకీయాలను పార్లమెంటరీ పంథాను ఓడించాడు. అడవి ఉద్యమాన్ని నిర్మించారు. ముందుకు తీసుకుపోయారు. మార్క్సిజం, లెనినిజం, మావో ఆలోచన విదానాన్ని భారతదేశం యొక్క నిర్దిష్ట పరిస్థితులకు అన్వయించి ప్రతిఘటన పోరాట సూత్రాన్ని ముందుకు తీసుకువచ్చాడు. అడవి ప్రాంతంలో గిరిజనులను, గిరిజనేతరులను చైతన్య పర్చి భూస్వామ్య, పట్వారి, అటవి అధికారుల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు చేపట్టాడు. గిరిజనుల జీవన విదానాన్ని మార్చివేశాడు. గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమం అడవి ప్రాంతం నుండి మైదాన ప్రాంత జిల్లాలకు విస్తరించింది. ప్రతిఘటన ఉద్యమంలో లక్షలాది ఎకరాల పోడు భూములు గిరిజనులు స్వాధీనం చేసుకోగలిగారు. మైదాన ప్రాంతంలో ప్రజల మోలిక సమస్యల పరిష్కారంకై పోరాటలు నిర్మించింది. భారత విప్లవోద్యమనికి దారి చూపిన కా..చంద్ర పుల్లారెడ్డి పశ్చిమ బెంగాల్లో గుండెపోటుతో 1984 నవంబర్ 9 న అమరత్వం పొందారు. తాను మరణించినప్పటికీ నేటికీ తాను నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం అనేక నిర్బంధకాండల మధ్య కొనసాగుతుంది. దేశంలో నేడు మోడీ షా ల నాయకత్వాన కొనసాగుతున్న బ్రాహ్మణీయ హిందుత్వ పార్లమెంటరీ పాసింజం ఒక అప్రకటిత ఎమర్జెన్సీ అని బడ కార్పొరేట్లకు, భూస్వాములకు ఊడిగం చేస్తూ భారతదేశ సహజ సంపదను కార్పొరేటర్లకు అప్పగించేందుకు మధ్యభారతంలో నర మేధాని కొనసాగిస్తున్నారని, ప్రశ్నించే ప్రజలను మేధావులను అర్బన్ నక్సలైట్లుగా కోరుకుంటూ ప్రజా ఉద్యమాలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారు అని ప్రభుత్వ రంగ అన్ని రకాల సంస్థలను కార్పోరేట్లకు అప్పగించి ఈ దేశ యువతకు ఉపాధి లేకుండా చేసిందని కార్పొరేటర్ అనుకూల నల్ల చట్టాలను తీసుకువచ్చి రైతు వెన్ను విరిచారని ఈ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రతిఘటన ఉద్యమాలను తీవ్రతారం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సభలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మొగిలి ప్రతాప్ రెడ్డి, వరంగల్ నగర కార్యదర్శి నున్న అప్పారావు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి కొమరం సత్యనారాయణ, పి.ఓ.డబ్ల్యు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం సరళ, బి సుభద్ర, పి.డి.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం వెంకట్ రెడ్డి, ఎ సాంబ లు ప్రసంగించారు నాయకులు గ్రేటర్ కార్యదర్శి విజయ్, కె సురేందర్, రాంమూర్తి, ఉపెందర్, రంజింత్, గణేష్, వంశీ, ముషరప్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మధుమేహంపై అవగాహన కార్యక్రమం

*..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మధుమేహంపై అవగాహన కల్పించి, నివారణ చర్యలు కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పబ్బ నాగరాజు, రామ్ రెడ్డి, గ్రామస్తులు, లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు..

# బాలల చిత్ర కళా ప్రదర్శనను ప్రారంభించిన ప్రముఖ ఇంజనీర్ సూర్య

మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్

*యాదవ్నవంబర్ 9, ప్రభాతవార్త,*



హన్మకొండ టౌన్ :కాకతీయ కళాపీఠం వరంగల్ ఆధ్వర్యంలో బాల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని రాష్ట్ర మంత్రివర్యులు సీతక్క కుమారుడు ప్రముఖ ఇంజనీర్ సూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మాస్టర్ జి విద్యాసంస్థల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఎగ్జిబిషన్ను తిలకించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ జి హై స్కూల్ కిషన్ పుర వైస్ ప్రిన్సిపాల్ రాధిక, కాకతీయ కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీధర్ రాజు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, కాకతీయ కళాపీఠం ఉపాధ్యక్షురాలు సుశీల స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత, నిర్వాహకులు సునీల్, కుమార్, పల్లవి, అచ్చ సుదర్శన్ స్టేట్ అవార్డు గ్రహీత, రమేష్ మ్యాస్ ఉపాధ్యాయులు, లయన్ పద్మజ దేవి, మంజుల, కిడ్స్ ఇంజనీరింగ్ కాలేజ్ మ్యాస్ ప్రొఫెసర్ డాక్టర్ వి. ఆనంద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన సామాజిక అంశాలపై విద్యార్థులు పెయింటింగ్ చేసిన 177 చిత్రాలను మాస్టర్ హైస్కూల్లో కి7స్ కిషన్ పుర లో ప్రదర్శించినారు. ఈరోజు నిర్వహించిన మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టు మరియు క్విజ్ పోటీలలో సుమారు 30 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నారాయణ విద్య సంస్థల ఘనంగా జోనల్ స్పోర్ట్స్ మీట్

*నవంబర్ 9 కాజీపేట్ మండల్ (ప్రభాత వార్త)*



ఓటమి..! గెలుపుకు తొలిమెట్టు ఏ సి పి ప్రశాంత్ రెడ్డిముఖ్య అతిధిగా కాజాపేట ఏ.సి.పి ప్రశాంత్, ఎం.ఇ.ఓ నెహ్రూ నాయక్విద్య సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానా ఇమ్రాన్కాజిపేట్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నారాయణ పాఠశాలలో ఘనంగా వరంగల్ జోనల్ స్థాయిలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ సి పి ప్రశాంత్ రెడ్డి, ఎం ఇ ఓ నెహ్రూ నాయక్, వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్, హాజరైనారు. ఈ సందర్భంగా ఏ సి పి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ. క్రీడలు కేవలం శారీరక బలాన్ని మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, సమయస్ఫూర్తి ని కూడా నేర్పుతాయని క్రీడలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని, క్రీడలలో గెలుపోటములు సహజం, కానీ గెలిచినపుడు సంతోషించడం, నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించడం, ఆటలో నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమని అన్నారు. ఎం.ఇ.ఓ నెహ్రూ నాయక్ మాట్లాడుతూనేటి యువత క్రీడలలో రాణించడం చాలా అవసరమని క్రీడలలో పాల్గొనడం ద్వారా భారతదేశం క్రీడా రంగంలో ఎదగడానికి సహాయపడుతుందని నేటి క్రీడా పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి నా అభినందనలు. గెలిచినా, ఓడినా అందరూ క్రీడా స్ఫూర్తితో ప్రదర్శించాలని అన్నారు. అనంతరం విజేతలకు ఎ.సి.పి. పి. ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ప్రిన్సిపాల్ లు అలేఖ్య, తేజవత్ అనిత, ఫర్హాన, మమత, జోనల్ కో ఆర్డినేటర్ లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్ డీన్ లు రాజశేఖర్, రాకేష్, విక్రమ్, నరేష్, సాఫ్ట్ స్కిల్ ఉపాధ్యాయులు వీణాకుమారి సాయి చరణ్, ఏ ఓ లు ఆదిల్, చేరలు, అన్వార్, రాజ్ కుమార్పి.ఇ.టి. లు ఘనశ్యాం, మహేష్, శ్రవణ్, బాలకృష్ణ, నాలుగు బ్రాంచ్ ల విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ రద్దుచేసి రిజర్వేషన్ 20 పెంచాలి


*నెల్లికుదురు, నవంబర్ 9, ప్రభాతవార్త*



ఎస్సీ వర్గీకరణ రద్దుచేసి, రిజర్వేషను శాతం పెంచాలని చేపట్టిచేపట్టిన హలో మాల.. ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనిజాతీయ మాల మహానాడు జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికిజాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ తో కలిసి ఆయన మాట్లాడుతూ.... భారత పార్లమెంట్ కు డా,,బీ.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని, అసంఖ్య బద్ధంగా చేసిన ఎస్సీ వర్గీకరణ రద్దు చేసి ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా కోశాధికారి సంద అనిల్ జిల్లా నాయకులు ఆశోద యాకూబ్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి ఎనమాల రాకేష్ అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ మండల ఉపాధ్యక్షులు మయ్య రాంబాబు సీనియర్ నాయకులు బేతమల్ల వెంకటయ్య మయ్య వెంకన్న గారి రామచంద్రు గారి సమ్మయ్య గార ఉపేందర్ గార వెంకన్న బెతమల్ల రమణ మయ్య యాకయ్య గార సాయిలు మయ్య సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు

# మండల ఆర్యవైశ్య అధ్యక్షుడిగా చంద్రశేఖర్ గుప్తా

*భీమదేవరపల్లి నవంబర్ 9 ప్రభాతవార్త:*



భీమదేవరపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రోజున హనుమకొండ జిల్లా పర్యవేక్షకులు కొనిశెట్టి మునీందర్, అంచురి వెంకటరాజం ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి అనంతరం గౌరవ అధ్యక్షులుగా అంచురి సదానందం, ఉపాధ్యక్షులుగా గమ్ము శ్రీనివాస్ భూపతి విజయ్ ప్రధాన కార్యదర్శిగా అంచూరి వెంకటరాజం సహాయ కార్యదర్శిగా బళ్ళురమేష్, ప్రచార కార్యదర్శిగా నాగవల్ల పూర్ణచంద్ర , కోశాధికారి, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

# అనుమతులు తప్పని సరి

(వార్త కథనానికి స్పందన)

మోతె.. నవంబర్ 10 ప్రభాత


వార్త
జోరుగా..
ఇసుక దందా
పట్టించుకోని అధికారులు

ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా ఇసుకను రవాణా చేస్తే వాళ్ల చట్టం కింద పిడీ యాక్ట్ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ కరుణాకర్ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం వార్త దిన పత్రికలో ప్రచురితమైన "జోరు గా.. ఇసుక దందా" కథనానికి రెవిన్యూ అధికారులు స్పందించారు. ఆదివారము మండల పరిధి లోని నర్సింహాపురం వంతెన వద్ద ఇసుక తొడుతున్న ప్రాంతం ను ఆర్ఐ కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. అక్కడి పరిస్థితులను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. ఎవరైనా చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నేటికి ఇసుక అనుమతులు ఎవరికి ఇవ్వలేదని, ఇసుక తరలిస్తే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



# బీసీ రిజర్వేషన్లు సామాజిక తెలంగాణ నిర్మాణం లో కీలక అడుగు

..సూర్యాపేట టౌన్, నవంబర్ 09, ప్రభాతవార్త:



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన సామాజిక తెలంగాణ నిర్మాణంలో కీలక అడుగు అని తెలంగాణ జన సమితి అధ్యక్షులు కోదండరాం అన్నారు. సూర్యాపేటలోని తిరుమల గ్రాండ్ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువజన సమితి నాయకులు నారబోయిన కిరణ్ అధ్యక్షతన నిర్వహించిన సామాజిక తెలంగాణ బీసీ రిజర్వేషన్లు ప్రాతినిధ్య ప్రజాస్వామ్యంపై జరిగిన సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన మాట్లాడారు. సదస్సు లో ప్రారంభంలో మహాత్మా జ్యోతిబపులే, బి ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేశారు. తెలంగాణ ప్రజలు ఎన్నో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం వర్గాల నుండి తెలంగాణ ఆధిపత్యం వర్గాలకు అధికార బదలాయింపు కొరకు కాదని ప్రజలందరికీ భాగస్వామ్యం కల్పించడం కొరకు సాధించుకున్నామని ఆ దిశగా అడుగులు వేయడమే తెలంగాణ ప్రజల యొక్క కర్తవ్యం అని అన్నారు. బీజేపీ మొదటి నుంచీ కుల గణనకు వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ప్రారంభించడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. అందరూ ఐక్యంగా పోరాడి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు సాధించాలన్నారు.. ప్రజలకు కావలసింది ఉచిత పథకాలు కాదు !! సమానత్వం, ఆత్మగౌరవం అన్నారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాలు, ఆర్డినెన్సులను గవర్నర్లు ఆమోదంతెలపకపోవడందురదృష్టకరమన్నారు. రిజర్వేషన్లు 50!! దాటొద్దు అనేది సుప్రీం కోర్టు తీర్పు కాదని, 1931 బీసీ సెన్సస్, 1961 సెన్సస్, 1979 మండల కమిషన్ రిపోర్టులను పరిగణనలోకి తీసుకొని అప్పటి పరిస్థితుల్లో కోర్టు ఆ అభిప్రాయం వ్యక్తం చేసిందని చెప్పారు. రిజర్వేషన్లు సవరించుకోవచ్చని మండల కమిషన్ రిపోర్టులోనే ఉందన్నారు. రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి న్యాయ సమీక్ష నుండి రక్షణ కల్పించాలి అన్నారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభ చట్టం చేసి పంపితే దాన్ని తిరస్కరించే అధికారం గవర్నర్లకు లేదని, గవర్నర్లు కేంద్ర ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరిస్తూ ఫెడరల్ వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలను నిర్మూలించడంలో రిజర్వేషన్లు కీలక సాధనమని, తెలంగాణ జన సమితి పార్టీ ఏర్పడినదే సామాజిక ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణం కోసం అని పేర్కొన్నారు. పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని, ఉన్న రిజర్వేషన్లను కూడా తగ్గించారని విమర్శించారు. రాబోయే నవంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా సదస్సులు, సెమినార్లు నిర్వహించి ప్రజల్లో చైతన్యం కలిగిస్తామని, డిసెంబర్లో హైదరాబాద్లో భారీ ర్యాలీ, జనవరిలో ఢిల్లీలో దీక్షలు, ధర్నాలు నిర్వహిస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ధర్మార్జున్ మాట్లాడుతూ బిజెపి నాయకులు ఇక్కడ మద్దతు తెలపడం కాదు ఢిల్లీలో ఉన్న పార్టీ వైఖరిందో చెప్పే విధంగా అల పార్టీ నాయకత్వం మీద ఒత్తిడి తేవాలని గతంలో తెలంగాణ బిల్లు కొరకు కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ మెట్ల మీద నిరసన చెప్పారని అదే తరహాలో నేడు బిజెపి ఎంపీలు ఢిల్లీలో పోరాటం చేయాలని అన్నారు. బీసీ రిజర్వేషన్ సాధన కొరకు వివిధ పాయలుగా జరుగుతున్న ఉద్యమం సమన్వయంతోటి సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ధ్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు నాగరాజు గౌడ్ బీసీ జేఏసీ కన్వీనర్ చనమల నరసింహ లీగల్సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వీరేష్ నాయక్ విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ యువజన సమితి జిల్లా కార్యదర్శి నాలుగు నాయక్ రైట్ జిల్లా ఉపాధ్యక్షులు నారాయణ పార్టీ జిల్లా నాయకులు సుమన్ నాయక్ బిసి సెల్ జిల్లా నాయకులు పిట్టల మురళి పట్టణ మైనార్టీ ఎస్టీ సెల్ కన్వీనర్ దేవత సతీష్ నాయకులు భాష బోయిన వేణు జువారి సతీష్ లోకేష్ భరత్ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సదస్సు పలు తీర్మానాల్ని ఆమోదించింది. తీర్మానాలు;కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి. రాబోయే శీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్లో బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలిబీసీ రిజర్వేషన్ల సాధన కోసం తెలంగాణ ఉద్యమ రీతిలో ఐక్య ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలి...రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర పాలకులతో చర్చించాలి.

# కోటి రూపాయలు దాటిన యాదగిరిగుట్ట దేవస్థానం ఆదాయం

శ్రీ స్వామివారికి సువర్ణ పుష్పార్చన.

రికార్డు స్థాయిలో మొక్కులు తీర్చుకున్న భక్తులు

.. యాదగిరిగుట్ట, నవంబర్ 9, ప్రభాతవార్త :





యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఆదివారం వివిధ కైంకర్యాల ద్వారా వచ్చిన ఆదాయం గతంలో ఎన్నడు లేని విధంగా రికార్డు స్థాయిలో వచ్చింది. కార్తీక మాసం ఆపై సెలవు రోజు కావడంతో భక్తులు ఉదయం నుండి రాత్రి వరకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో శ్రీ స్వామివారి దేవస్థానానికి 1 కోటి 57 వేల,322 రూపాయలు భారీ ఆదాయం చేకూరింది. అంతేకాకుండా కార్తీక మాసంలో మొక్కులు తీర్చుకునే ప్రత్యేక పూజా కార్యక్రమం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజలను 1609 జంటలు చేపట్టారు. దీంతో కేవలం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజల ద్వారా దేవస్థానానికి 16 లక్షల 9వేల రూపాయలు భారీ ఆదాయం చేకూరింది. కొండకింద విష్ణు పుష్కరణిలో తలనీలాల సమర్పణ సత్యనారాయణ స్వామి వ్రత పూజలు, అన్న ప్రసాద వితరణ వద్ద భక్తులు అధిక సంఖ్యలో మొక్కులు తీర్చుకోగా, కొండపైన శ్రీ స్వామివారి మొక్కు కళ్యాణంలో 133 జంటలు పాల్గొన్నారు. ప్రసాద కౌంటర్ల వద్ద భక్తులు ప్రసాదం కొనుక్కునేందుకు కూడా బారులు తీరారు. ధర్మ దర్శనానికి నాలుగు గంటల పైగా విఐపి దర్శనానికి రెండు గంటల పైగా సమయం పట్టింది. శివాలయానికి కూడా భక్తులు పోటెత్తి స్వామి వారి దర్శనం చేసుకున్నారు కార్తిక దీపాలు వెలిగించిన భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ఈవో వెంకట్రావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు.

# ఉమామహేశ్వర ఆలయంలో...పున: ప్రతిష్ట సహిత కుంభాభిషేక మహోత్సవాలు

బీబీనగర్, నవంబర్ 9 ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని అక్కన్న మాదన్నల ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వేణుగోపాలస్వామి ఉమామహేశ్వర ఆలయాల్లో పార్వతి అమ్మవారు పున: ప్రతిష్ట మహోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం స్థాపిత దేవత పూజ, మూలమంత్ర హవనాలు, ఫల పుష్పాదివాసం, మూలమంత్రహవనాం, శయ్యాదివాసం, యహా లింగార్చన, హారతి, అవదారములు, గర్తన్యాసం, శిలాన్యాసం, వాస్తు పర్య గ్నికరణం కార్యక్రమాలను వేద పండితులు శ్రీ పాలెపు రామకృష్ణ శర్మ, శ్రీమన్నారాయణ చార్యులు, జై జైశ్రీరామ్ లు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కావాడపు శివారెడ్డి, ఈవో రుద్ర వెంకటేశం మాజీ చైర్మన్ దండెం అనిత ప్రభాకర్, మాజీ సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్, విగ్రహ దాతలు తంతరపల్లి సులోచన రామచందర్ గౌడ్, ఆకుల ప్రసన్న శ్రీనివాస్, ప్రతిష్టా దాతలు అర్చన హృదయ కుమార్ రెడ్డి, సరిత అగర్వాల్ పంకజ్ అగర్వాల్, రమ్యా రెడ్డి, అభిలాష్ రెడ్డి, రాజ్యలక్ష్మి వేణుగోపాల్, సహాయ కమిషనర్ కె భాస్కర్, ధర్మకర్తలు కందాడి రమణమ్మ బాల్ రెడ్డి, దండెం రవీందర్, గాండ్ల నగేష్, టీజీ జస్వంత్ సింగ్, మునిగళ్ళ కొండల్, భాస్కర్ రెడ్డి నాయకులు వెంగల ప్రతాపరెడ్డి, వెంగల భాస్కర్ రెడ్డి, మునిగళ్ళ మధు, పచ్చిమట్ల వంశీ గౌడ్, ఆకుల ప్రవీణ్ కుమార్, వెంగల భాను ప్రకాష్ రెడ్డి, మునిగళ్ళ ప్రసాద్ తదితరులు ఉన్నారు.



